# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | శనివారం, 28 - సెప్టెంబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 57 | పేజీలు 11 | వెల : 6/-


## మూసీ ప్రక్షాళన

# ప్రతిష్టాత్మకం..

**చారిత్రక కట్టడాలు పరిరక్షిస్తాం**

**విద్యార్థులకు ఉచితంగా తెలంగాణ దర్శిని**

**పురాతన భవనాల్ని పారిశ్రామికవేత్తలు దత్తత తీసుకోవాలి : సీఐఐ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మూసీ ప్రక్షాళనను ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నదని ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డి అన్నారు. ఇక్కడి పరివాహక ప్రాంతాల్లోని చారిత్రాత్మక భవనాలను పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతామని చెప్పారు. అదే సందర్భంలో హైదరాబాద్ సంస్కృతిని ప్రతిబింబించే పురాతన కట్టడాల పరిరక్షణకు పారిశ్రామికవేత్తలు ముందుకు రావాలని కోరారు. హైదరాబాద్‌లోని పలు పురాతన మెట్ల బావుల పునరుద్ధరణ కోసం కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండిస్ట్రీ (సీఐఐ) రాష్ట్ర విభాగం శుక్రవారం



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో రాష్ట్ర పర్యాటకశాఖతో ఒప్పందం చేసుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల నగరంలోని అనేక చారిత్రక కట్టడాలు శిథిలావస్థకు చేరాయని తెలిపారు. మిగతా 11లో..

## మంత్రి పొంగులేటి ఇంట్లో

# ఈడీ సోదాలు..

**'రాఘవ గ్రూప్' ఆఫీసుల్లోనూ తనిఖీలు**

**హర్షరెడ్డి లగ్జరీ వాచీలపై కస్టమ్స్ కేసు**

**రూ.7 కోట్ల విలువైన 7 వాచీలు!**

**మనీలాండరింగ్ కోణంలో ఈడీ దర్యాప్తు**

**పలు పత్రాలు, డిజిటల్ ఆధారాలు స్వాధీనం**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు సోదాలు నిర్వహించారు. ఢిల్లీ నుంచి వచ్చిన 15 ఈడీ బృం దాలు.. జూబ్లీహిల్స్‌లోని పొంగులేటి నివాసంతో పాటు కుటుంబ సభ్యులు, బంధువుల ఇళ్లలో ఏకకాలంలో సోదాలు జరిపాయి. శుక్రవారం తెల్లవారుజాము నుంచి రాత్రి పొద్దుపోయే వరకు సోదాలు కొనసాగాయి. సీఆర్‌పీఎఫ్ బలగాల భద్రత నడుమ ఈడీ బృందాలు తనిఖీలు నిర్వహించాయి. పొంగులేటి కుమారుడు హర్షరెడ్డికి సంబంధించిన రాఘవ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కార్యాలయాల్లో ఈడీ అధికారులు సోదాలు చేశారు. రాఘవ గ్రూప్ ఆఫ్ కంపెనీసతోపాటు పొంగులేటి కుటుంబ సభ్యులకు చెందిన సంస్థల ఆర్థిక లావాదేవీలపైనా ఆరా తీశారు. హర్షరెడ్డి ఆడిటర్ నుంచి ఈడీ అధికారులు వివరాలు సేకరించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి చెందిన ఫాంహౌసలో కూడా



ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు. సైబరాబాద్ పోలీసులు ఫాంహౌస్ వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మీడియాను, ఇతరులను ఆ దరిదాపుల్లోకి రానివ్వలేదు.

## ఇది రాజకీయ కక్ష సాధింపు



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇంటిపై ఈడీ దాడులు రాజకీయ కక్ష పూరితమైన చర్యలో భాగమేనని బిజెపి, బిఆర్ఎస్ పార్టీ లోపాయకారి ఒప్పందంలో భాగంగా ఈ దాడులు జరుగుతున్నాయని పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ఆరోపించారు. గాంధీభవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 నుంచి ఈడీ జరిపిన దాడుల్లో 97 శాతం పైగా ప్రతిపక్షాల మీద జరిగిన దాడులే నిదర్శమని, రాజకీయంగా లబ్ధి పొందడానికి అనవసర కేసులు పెడుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదంతా కక్ష్యపూరిత చర్యల్లో భాగంగానే కొనసాగుతోందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేక తమ నాయకులను భయపెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు. భయపెట్టడానికి ఈడీ, సిబిఐను బిజెపి వాడుకుంటుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

### ఈడీ కేసుల్లో 2 శాతం కూడా నిరూపితం కాలేదు


రాజ్యాంగం మీద తమకు పూర్తి నమ్మకం ఉందని, తాము రాజ్యాంగ బద్ధంగానే తాము దీనిని ఎదుర్కొంటామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ నాయకులకు పార్టీ అండగా ఉంటుందని పిసిసి అధ్యక్షుడు భరోసా ఇచ్చారు. ప్రభుత్వాన్ని పడగొట్టడానికి ఇలాంటి చీప్ ట్రిక్స్ చేయడం మంచిది కాదని ఆయన హెచ్చరించారు. పదేళ్ల ఈడీ దాడుల్లో 97 శాతం దాడులు ప్రతిపక్ష నాయకులపై జరిగినవేనని రాజకీయంగా లబ్ధి పొందేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆయన దుయ్యబట్టారు. ఇప్పటివరకు నమోదైన ఈడీ కేసుల్లో 2 శాతం కూడా నిరూపితం కాలేదని ఆయన తెలిపారు. హైడ్రాలో నష్టపోతున్న పేదలను తమ ప్రభుత్వం ఆదుకుంటుందని, ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న బడాబాబులు, రియల్టర్ల దగ్గర నుంచి ఈ భూములను స్వాధీనం చేసుకోవడానికే హైడ్రాను రంగంలోకి దింపామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ చేసిన రుణమాఫీ సొమ్ము ఎంత? తొమ్మిది నెలల్లో తమ ప్రభుత్వం చేసిన రుణమాఫీ సొమ్ము ఎంత ? హరీష్ రావుకు చర్చకు సిద్ధమా..? అని పిసిసి అధ్యక్షుడు ప్రశ్నించారు. ఇప్పటికే రూ.18 వేల కోట్లను రైతుల అకౌంట్‌లలో వేశామని, దీనికి హరీష్‌రావు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. హరీష్‌రావు సచివాలయ ముట్టడి అంటే కాంగ్రెస్ చూస్తూ ఊరుకోదని సరైన సమాధానం చెబుతామని ఆయన తెలిపారు.

# ఎనుముల కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి

**మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సిఎం రేవంత్ రెడ్డిది అంతా మోసం, అన్ని అబద్ధాలేనని మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను, రుణమాఫీని చేపట్టాలని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల్లో గద్దెనెక్కడానికి రేవంత్ రెడ్డి అనేక అబద్ధపు హామీలను ఇచ్చారని ఈయన అసలైన ఇంటి పేరు ఎనముల కాదని ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నారు. కెసిఆర్ పాలనలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా వ్యవసాయ రంగానికి పెద్దపీట వేశామన్నారు. కరోనా లాంటి కష్ట కాలంలో సైతం మంత్రులకు, ఎమ్మెల్యేలకు జీతాలు ఇవ్వకుండా రైతులకు ఆనాటి సీఎం కేసీఆర్ రైతుబంధు డబ్బులను అకౌంట్లో జమ చేశారని గుర్తు చేశారు. రైతులపై కేసీఆర్ కు ఎంతో ప్రేమ ఉందన్నారు. రైతుల విలువలను పెంచింది కేసీఆరేనని అన్నారు. అదే రేవంత్ రెడ్డి రైతుల విలువలను తగ్గిస్తున్నారని మండిపడ్డారు. బిఆర్ఎస్ పదేండ్ల పాలనలో రైతులకు ఇబ్బందులు



రాకుండా నిరంతరం నాణ్యమైన ఉచిత విద్యుత్‌తోపాటు ఎరువులు, విత్తనాలు, రైతుబంధును అందించామన్నారు. అలాగే రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేసి మూడు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశామన్నారు. గతంలో కాంగ్రెస్ పాలనలో అన్ని కోతలు, వాతలు ఉండేవనని యూరియా కోసం లైన్లలో నిలబడి పోలీస్ స్టేషన్ల వద్ద తీసుకునే పరిస్థితి ఉండేదన్నారు. అదే కేసీఆర్ సీఎం అయ్యాక గ్రామాల్లోకి యూరియా, విత్తనాలు పంపించి అందించామన్నారు. మళ్లీ కాంగ్రెస్ పాలనలో కాలిపోయే మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు దర్శనమిస్తున్నాయన్నారు. రైతులు రెండు పంటలు పండించాలన్న పట్టుదలతో కెసిఆర్ రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణలను పూర్తి చేయించారన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో 100 భాగాలు ఉంటాయని ఇందులో ఒక భాగంలోని రెండు పిల్లర్లు మాత్రమే కుంగాయని దీన్ని రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెసోళ్ళు వాడుకుంటున్నారన్నారు. కాళేశ్వరం కుంగిపోయి ఉంటే మల్లన్న సాగర్, రంగనాయక సాగర్,కొండ పోచమ్మ సాగర్‌లో గోదావరి జలాలతో నిండు కుండలా ఎలా ఉంటాయి, యాసంగి పంటకు నీళు ఎలా వస్తాయి అని ప్రశ్నించారు. కాంగ్రెస్ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను ప్రజలు, రైతులు ఎప్పటికప్పుడు గమనిస్తున్నారన్నారు. 100శాతం రుణమాఫీ పూర్తి చేస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని అన్నానన్నారు. హరీష్ రావు ఎక్కడ నిద్రపోతున్నాడని రేవంత్ రెడ్డి అడిగాడని కానీ తాను మాత్రం రేవంత్ రెడ్డి గుండెల్లోనే నిద్రపోతున్నానని జవాబు ఇచ్చానన్నారు. తాను వెనుక పడడంతోనే రేవంత్‌రెడ్డి సగం మందికి రుణమాఫీ చేశారని అన్నారు.

## కాంగ్రెస్‌కు పోయే కాలం

# దగ్గర పడింది..

**ఓట్లు వేసిన ఖర్మానికి ఇళ్లు కూలగొడతారా?**

**పేదలతో పెట్టుకున్న ఏ సర్కారూ బాగుపడదు: ఎంపీ ఈటల రాజేందర్**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

అప్పట్లో ఇందిరాగాంధీ పేదలకు ఇళ్ల పట్టాలు ఇస్తే.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి సర్కార్ ఇళ్లు కూలగొడుతుందని.. తెలంగాణలో నిజాం సర్కారు కంటే దుర్మార్గమైన పాలనను రేవంత్ రెడ్డి చేస్తున్నారని, హైడ్రా పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ మండిపడ్డారు. పేదలతో పెట్టుకున్న ఏ ప్రభుత్వం కూడా బాగుపడినట్లు చరిత్రలోనే లేదని, పేదలకు కళ్లనీళ్లు పెట్టించిన వారికి ఎప్పుడూ మంచి జరగదని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అంటే పేదల కోసమే ఉంటుందని, పేదలకు ఇళ్లు కట్టిస్తారని ఒకవైపు చెబుతూనే ఓట్లు వేసిన ఖర్మానికి పేదల ఇళ్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వాని పోయే కాలం వచ్చిందని.. కేసీఆర్ నైజం బయటపడటా



నికి ఆరేళ్లు పడితే.. రేవంత్ సర్కార్ నైజం తెలవడానికి ఆరు నెలలు కూడా పట్టలేదన్నారు. అల్వాల్ జొన్నబండ పరిసర ప్రాంతాల్లో ఇళ్లు కట్టుకున్న 70 మంది పేదల ఇళ్లకు అల్వాల్ తహసీల్దార్ నోటీసులిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం జొన్నబండను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడారు.

## హైడ్రా కమిషనర్‌పై

# హైకోర్టు సీరియస్




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

హైడ్రా కమిషనర్ రంగనాథ్‌పై హైకోర్టు సీరియస్ అయింది. వచ్చే సోమవారం తప్పనిసరిగా కోర్టుకు హాజరు కావాలని హైకోర్టు ఆదేశించింది. కోర్టులో పెండింగ్ లో ఉన్న భవనాన్ని ఎలా కూలుస్తారని ప్రశ్నించింది. వచ్చే సోమవారం 10.30 గంలకు ఖచ్చి తంగా న్యాయస్థానానికి హాజరు కావాలని ఆదేశించింది. ఈ మేరకు నోటీసులు జారీ చేసింది. వ్యక్తిగతంగా లేదా వర్చువల్ గా న్యాయస్థానంలో హాజరు కావాల్సి ఉందని పేర్కొంది. కోర్టు ఆదేశాలను ధిక్కరించి మరీ భవనాలను కూల్చివేయడం ఏంటని ప్రశ్నించింది. అమీన్‌పూర్‌లో ఒక భవ నాన్ని కూల్చివేసిన ఘటనపై హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా హైకోర్టు ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. దీంతో హైడ్రా కమిషనర్ న్యాయస్థానానికి ఏం వివరణ ఇస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 28-09-2024



## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

బోధన్ పట్టణం తట్టికోట్ కాలనీలో శ్రీ మార్కండేయ పద్మశాలి సంఘంలో తెలంగాణ తొలిదశ ఉద్యమ కారుడు పద్మశాలి ముద్దు బిడ్డ కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా సంఘ సభ్యులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పోతంగల్ మండల విద్యాధికారిగా పదవి బాధ్యతలు చేపట్టిన లోలశంకర్ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బోధన్ 37 వార్డు కౌన్సిలర్ మాసిని వినోద్, పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షులు గంగుల దేవిదాస్, చిలుక రాములు, బొడ్డు సురేష్, రాజు, భాస్కర్, రవీందర్, అశోక్, రాకేష్, అంజి, మోహన్, సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు





### వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్, ఎమ్మెల్యే, మేయర్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్**

తెలంగాణవాది, స్వాతంత్ర్య పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109 జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి ఉత్సవాలు జరిపారు. అర్బన్ శాసనసభ్యుడు ధన్పాల్ సూర్యనారాయణ, నగర మేయర్ నీతూ కిరణ్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, బీ.సి, పద్మశాలి కుల సంఘాల ప్రతినిధులు, తదితరులు వినాయకనగర్ లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన జయంతి కార్యక్రమాన్ని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తుది శ్వాస వరకు అంకితభావం, నిజాయితీగా కృషి చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని ప్రశంసించారు. కేవలం తెలంగాణ ఉద్యమంలోనే కాకుండా దేశ స్వాతంత్ర్య పోరాటంలోనూ పాల్గొన్నారని, చట్టసభల్లో గళమెత్తి తన పదవులను తృణప్రాయంగా వదులుకున్న త్యాగశీలి అని గుర్తు చేశారు. ఆ మహనీయుడి గురించి ఎంత పొగిడినా తక్కువే అవుతుందని, తెలంగాణ సమాజంలో జన్మించిన ఆణిముత్యం కొండా లక్ష్మణ్ బాపూజీ అని అభివర్ణించారు. ఆయన త్యాగాలు, పోరాట పటిమను నేటి తరానికి తెలియజేసేలా తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా జయంతి ఉత్సవాలను నిర్వహిస్తోందన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయాల సాధనకు అందరూ పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి రమేష్, సహాయ అభివృద్ధి అధికారి నర్సయ్య, పద్మశాలి, బీసీ కుల సంఘాల నాయకులు పులగం హనుమాండ్లు, బిజ్జు దత్తాద్రి, రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, నగర పద్మశాలి సంఘం అధ్యక్షుడు వెంకట నర్సయ్య, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మురళి, పద్మశాలి ఆత్మీయ సమితి అధ్యక్షుడు గురుచరణం, జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు చంద్రభాగ, పి. నర్సయ్య, సామాజిక కార్యకర్త సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్స్ డే సందర్భంగా వృద్ధులకు క్రీడ పోటీలు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లాలో వృద్ధుల సంక్షేమం కోసం వారి హక్కులు పరిరక్షణ గురించి అవగాహన కల్పించడం ధ్యేయంగా జిల్లాలో వారోత్సవాలలో భాగంగా మోస్రా మండలం చింతకుంట గ్రామంలోని అనాధాశ్రమంలో శుక్రవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్, మల్లు స్వరాజ్యం మెమోరియల్ ట్రస్ట్ నిజామాబాద్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అందరం గెలుపొందిన విజేతలకు బహుమతి ప్రధానంతో పాటుగా సహా పంక్తి భోజనాలు ఏర్పాటు చేశారు. తదనంతరం చింతకుంట గ్రామంలో ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆల్ పెన్షనర్స్ అధ్యక్షుడు రామ్మోహన రావు మాట్లాడుతూ వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందని, వారసులు ఇబ్బందులు పెట్టినట్లయేతే వారిని శిక్షించే అధికారం చట్టం కల్పించిందని, వాటిని అందరూ వినియోగించుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అనాధ ఆశ్రమం వ్యవస్థాపకులు మోహన్, ఈవిఎల్ నారాయణ, గుర్రాల సరోజనమ్మ మదన్మోహన్, డి. లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్, అద్దంకి ఉషాన్, వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది పాల్గొని హెల్త్ క్యాంపును నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

## రూరల్ సీఐ గా విజయ్ బాబు



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

బోధన్ రూరల్ ఎస్.హెచ్.ఓ. గా విజయ్ బాబు శుక్రవారం బోధన్ రూరల్ ఠాణా లో బాధ్యతలు చేపట్టారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలో వన్ టౌన్ ఎస్.హెచ్.ఓ.గా విధులు నిర్వహించి బోధన్ రూరల్ కు సీఐ గా బదిలీపై వచ్చారు. భోధన్ రూరల్ ఎస్.హెచ్.ఓ. గా విధులు నిర్వర్తించిన కోలా నరేష్ హైదరాబాద్ హైడ్రా విభాగానికి బదిలీపై వెళ్లారు.

## గిరిరాజ ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థుల సమావేశం

### సమావేశాన్ని విజయవంతం చేయాలి

### ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**




నిజామాబాద్ లోని గిరిరాజ ప్రభుత్వ కళాశాల త్వరలో రీ - న్యాక్ గుర్తింపునకు వెళ్తున్న సందర్భంగా 1956 నుంచి 2023 వరకు ఈ కళాశాలలో చదివిన డిగ్రీ, పీజీ విద్యార్థులతో శనివారం ఉదయం 10:30 గంటలకు కళాశాల ఆడిటోరియంలో "పూర్వ విద్యార్థుల సమావేశం" ను ఏర్పాటు చేసినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ప్రతిష్టాత్మకమైన ఈ కళాశాలలో చదివిన విద్యార్థులు సమాజంలోని అనేక రంగాలలో ఉన్నతమైన స్థానాలలో ఉండటం చాలా గర్వించదగిన విషయం అన్నారు. ఈ కళాశాల అభివృద్ధిలో పూర్వ విద్యార్థుల సహకారం కూడా ఎంతో విలువైనదని, ఈ సంవత్సరం రీ - న్యాక్ గుర్తింపునకు వెళ్తున్న సందర్భంగా మన కళాశాల మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంలోనూ, కళాశాల నాణ్యతను పెంచడానికి పూర్వ విద్యార్థుల సలహాలు, సూచనలు, ఆర్థిక సహకారం ప్రత్యక్షంగా పరోక్షంగా మీ సహకారం కోరటం కోసం ఈ సమావేశం ఏర్పాటు చేయడమైనదని, ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థుల సమన్వయకర్తగా అసోసియేట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్ డాక్టర్ దండు స్వామి వ్యవహరిస్తారని తెలిపారు. వివరాల కోసం 9440791144 నంబర్ కు ఫోన్ చేసి సంప్రదించాలని ప్రిన్సిపల్ డాక్టర్ పి. రాం మోహన్ రెడ్డి కోరారు. ఈ కళాశాల ప్రగతికి, అభివృద్ధికి పూర్వ విద్యార్థులుగా మనం వివిధ రూపాలలో మనకు సాధ్యమైన విధంగా సహకారం అందిద్దామని, తప్పకుండా వీలు చేసుకొని సమావేశానికి రావాలని ఆహ్వానం పలికారు.

## "శభాష్ విజయ్ హై స్కూల్"



### మార్చ్ పాస్ట్ విన్నర్స్ ను ప్రశంసించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

క్రీడా పోటీల ప్రారంభోత్సవంలో విజయ్ హై స్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన మార్చ్ పాస్ట్ పట్ల ఆ పాఠశాల విద్యార్థులను మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రశంసించారు. ధర్మపురి శ్రీనివాస్ స్మారకార్థం నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక డి.ఎస్.ఎ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న వివిధ క్రీడా పోటీల్లో భాగంగా ఆయా క్రీడాంశాల విజేతలకు ఆయన బహుమతులను అందజేశారు. ఇందులో భాగంగా క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా సుమారు 26 పాఠశాలల బృందం మార్చ్ పాస్ట్ ను ప్రదర్శించాయి. అందులో నుంచి విజయ్ హై స్కూల్ విద్యార్థులు చేసిన అద్భుత ప్రదర్శనకు ప్రథమ స్థానం గెలుచుకుంది. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి విద్యార్థుల అద్భుత ప్రదర్శన మెచ్చి ప్రశంసల వర్షం కురిపించారు. విద్యార్థులను తీర్చిదిద్దడంలో వారికి శిక్షణ ఇస్తున్న శిక్షకులను, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు దిశగా కృషి చేసే ప్రణాళికతో ముందుకు వెళ్తున్న యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ నగర మాజీ మేయర్, నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ అధ్యక్షుడు ధర్మపురి సంజయ్, నగేష్ రెడ్డి, భక్తవత్సలం, డి. సాయిలు టీ. విద్యాసాగర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## నోటిఫికేషన్ ఇచ్చి బ్యాక్ లాగ్ ఉద్యోగాలను భర్తీ చేయాలి




### దొడ్డిదారిలో జరిగే నియామకాలను అడ్డుకోవాలి

### నిరుద్యోగులకు న్యాయం చేయాలి

### పి డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

గట్టు చప్పుడు కాకుండా అన్ని జిల్లాలలో మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ తదితరుల శాఖలలో బ్యాక్ లగ్ ఉద్యోగాల భర్తీకి సన్నాహాలు జరుగుతున్నాయనీ, బ్యాక్ లగ్ ఉద్యోగాలను నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ చేయాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలో పి.డి.ఎస్.యూ, పి.వై.ఎల్ ఆద్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. సమావేశాన్ని ఉద్దేశించి నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వం దొడ్డిదారిన మున్సిపల్, ఇరిగేషన్, రెవెన్యూ, విద్యుత్ శాఖ మరియు ఇతర శాఖలలో అక్రమ నియామకాలు జరిపారని, పేపర్ లీకేజీలు జరిగాయని, ఒక్కొక్క ఉద్యోగానికి లక్షల రూపాయలు చేతులు మారాయని, వాటిపై ఎంక్వయిరీ కమిటీలు కూడా వేశారు కానీ ఎటువంటి చర్యలు తీసుకోలేదని ఆయన అన్నారు. గతంలో జరిగిన అక్రమ నియమాకాలను రద్దు చేయాలని, రాష్ట్రంలో నేడు నిరుద్యోగ యువత పెరిగిపోయిందని, ప్రభుత్వ ఉద్యోగలు రాక రోజు రోజుకు నిరుద్యోగుల ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, అన్ని శాఖలలో సక్రమంగా ప్రభుత్వ ఉద్యోగాల నియామకాలు జరగాలని, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని జిల్లాల్లో దొడ్డిదారిన జరిగే నియామకాలను అడ్డుకోవాలని, అన్ని శాఖలలో మిగిలిపోయిన ఉద్యోగాలను నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ చేసి నిరుద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో నిరుద్యోగులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ జిల్లా అధ్యక్షుడు వనమాల సత్యం, ఉపాధ్యక్షులు బండమీద నర్సయ్య, పి.డి.ఎస్.యూ నాయకులు మనోజ్, రవీందర్, హన్మాండ్లు, సంతోష్, పి. వై.ఎల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించాలి

### వినియోగదారుల సమితి ఆధ్వర్యంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ కు వినతి

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

వినియోగదారుల సంక్షేమం, రక్షణ కోసం సంబంధిత ఎక్సైజ్ శాఖ ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతూ ఇందూరు వినియోగదారుల సమితి ఆధ్వర్యంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ మల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరలో అమ్మకాలు, నాసిరకం మద్యం, ఫిర్యాదులు, రసీదు లేని జీరో వ్యాపారం, పర్మిట్ రూములలో అపరిశుభ్ర వాతావరణం, వినియోగదారుల హక్కుల పరిరక్షణ పట్ల పర్యవేక్షణ జరపాలన్నారు. వినియోగదారుల సంక్షేమ, రక్షణ దృష్ట్య నిజామాబాద్ జిల్లాలో రిటైల్ లైసెన్స్ దారులు (ఏ-4 ), బార్ షాపులలో ఎమ్మార్పీ కన్నా ఎక్కువ ధరల వసూలు పై వినియోగదారులు మోసపోతున్నారన్నారు. అదేవిధంగా అధిక ధరలు, నాసిరకం మద్యంపై వినియోగదారులు తమ హక్కుల పరిరక్షణకై సంబంధిత వినియోగదారుల కోర్టులో ఫిర్యాదు చేయడానికి ప్రధాన సాక్షాధారం అయిన "పక్కా రసీదు"ను రిటైల్ బారు షాపు నిర్వాహకులు ఇవ్వడం లేదన్నారు. ఈ క్రమంలో వినియోగదారుల హక్కులకు విఘాతం ఏర్పడిందన్నారు. పర్మిట్ రూములలో అపరిశుభ్రత, దుర్గంధ భరిత వాతావరణంలో వినియోగదారులు రోగాల బారిన పడుతున్నారని తెలిపారు. కావున సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇందూరు కన్స్యూమర్ వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షుడు వీయన్ వర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి సందు ప్రవీణ్, సంయుక్త కార్యదర్శిలు మహాదేవుని శ్రీనివాస్, గైని రత్నయ్య, గడప రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు శిక్షణ

**టైమ్స్ ఆఫ్ వార్త - పిట్లం**

పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు రోజులపాటు మండల కేంద్రంలోని బ్లూ బెల్స్ పాఠశాలలో యుక్త వయసులో విద్యార్థులకు ఎదురయ్యే సవాళ్లని ఏ విధంగా ఎదుర్కోవాలి మరియు ఒత్తిడితో కూడిన పరిస్థితులను అధిగమించడానికి నైపుణ్యాలను అభివృద్ధి చేయడం అలాగే భావోద్వేగాలను గుర్తించడం మరియు నియంత్రించడం ద్వారా ప్రమాదకర ప్రవర్తనాలకు విద్యార్థులు ప్రతిఘటనను బలోపేతం చేయడం స్వీయ అవగాహన మరియు విద్యార్థులతో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దడం వంటి అంశాల మీద శిక్షకురాలు డాక్టర్ లక్ష్మీ మూర్తి గారు 36 మంది ఉపాధ్యాయులకు శిక్షణ ఇవ్వడం జరిగింది ఇందులో నిజాంసాగర్, పెద్ద కొడప్గల్, మహమ్మద్ నగర్, మండలాల ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ నారాయణ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమర్నాథ్ రావు మండల విద్యాధికారి దేవి సింగ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు కాశిరెడ్డి జోన్ చైర్మన్ కిషన్ కార్యదర్శి వేణుగోపాల్ కోశాధికారి బాలు లయన్స్ సీనియర్ సభ్యులు సంజీవరెడ్డి, బెజ్జగం శేఖర్, తదితరులు పాల్గొన్నారు



TIMES OF VARTHA (28-09-2024)MADD_times of varha main (13-2).qxd 9/28/2024 6:06 AM Page 3



# తెలంగాణ యూనివర్సిటీ భూముల కబ్జా కుట్రలను నివారించాలి

**కుట్రదారులకు వత్తాసు పలుకుతున్న రిజిస్ట్రార్ ను సస్పెండ్ చేయాలి**

**పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ యూనివర్సిటీ భూముల కబ్జా కుట్రలను నివారించాలి. కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్న తెలంగాణ యూనివర్సిటీ రిజిస్ట్రార్ యాదగిరిని సస్పెండ్ చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా ఆర్ట్స్ కాలేజీ తెలంగాణ యూనివర్సిటీ సెమినార్ హాల్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగ నిజామాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు 2006లో ఐక్యంగా పోరాడితే అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం డిచ్ పల్లిలో తెలంగాణ యూనివర్సిటీని ఏర్పాటు చేసిందన్నారు. 574 ఎకరాల భూములను అప్పటి ప్రభుత్వం యూనివర్సిటీకి కేటాయించిందన్నారు. ఈ భూముల్లో 54 ఎకరాలను మా సొంత భూములని కొంతమంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు తప్పుడు రికార్డులతో భూమిని కాజేయాలని చూస్తే, అప్పటి మంత్రి సుదర్శన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వరప్రసాద్ సీరియస్ గా స్పందించి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వత్తాసు పలికిన ఎమ్మార్వో రవికుమార్ ను సస్పెండ్ చేశారన్నారు. ఈ భూములను దక్కించుకోవాలని రియల్ వ్యాపారులు కోర్టుకు వెళితే కోర్టు సైతం తెలంగాణ యూనివర్సిటీ కి అనుకూలంగా తీర్పు ఇచ్చిందన్నారు. దీనిపై వారు హైకోర్టుకు వెళ్లారన్నారు. హైకోర్టులో యూనివర్సిటీకి అనుకూలంగా అన్ని రికార్డులను అందించి, అందుకు తగ్గ కృషి చేయాల్సిన ప్రస్తుత రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరి రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాశారన్నారు. దాంతో ఈ 54 ఎకరాల భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారుల పరమయ్యే పరిస్థితి వచ్చిందన్నారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యాదగిరి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కేసులో ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని యూనివర్సిటీ భూమిని పరిరక్షించేలా తగు చర్యలు తీసుకోవాలని, ఇందుకు జిల్లాలోని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ముకాస్తున్న రిజిస్ట్రార్ ప్రొ.యాదగిరిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివర్సిటీ భూములను అన్యాక్రాంతం చేయాలని కుట్రలు చేస్తే విద్యార్థులు ప్రజలు ప్రజాసంఘాలు ఊరుకోబోవని, పెద్దఎత్తున ఉద్యమిస్తాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ జిల్లా డివిజన్ అధ్యక్షుడు సాయిబాబా, డిచ్పల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు శివకుమార్, రాజేష్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి నివాళులర్పించిన పద్మశాలి సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను నిజామాబాదు జిల్లా పద్మశాలి సంఘం ఆద్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయక్ నగర్లోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పద్మశాలి సంఘం ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. బాపూజీ ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షుడు బిజ్జు దత్తాద్రి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన పోరులో బాపూజీ పాత్ర మరవరానిదన్నారు. బాపూజీనీ ఆదర్శంగా తీసుకొని పద్మశాలీలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పుల్గం హన్మాండ్లు, పద్మశాలి మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి, పద్మశాలి ఆత్మీయ సేవా సమితి అధ్యక్షుడు రాపెల్లి గురుచరణ్, నగర సంఘం అధ్యక్షులు గుజ్జేటి వెంకట్ నర్సయ్య, జిల్లా సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి చింతల గంగాదాస్, సోషల్ మీడియా కమిటీ కన్వీనర్ సిరిగాద ప్రసాద్, పద్మశాలి సంఘం ప్రతినిధులు వేముల చక్రదర్, ఎనగందుల సుభాష్, బెజుగం నర్సింలు, మెరుగు రాజేందర్, ఇప్పకాయల సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబానికి అండగా నిలబడిన బిఆర్ఎస్ నాయకులు



**రూ.80 వేల ఆర్థిక సాయం అందజేత**

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

నారాయణపురం మండలంలోని కడప గండి తండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ కరంటోతు శంకర్ నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ గురువారం సాయంత్రం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి రూ.10 వేలు, పాల్వాయి స్రవంతి రూ.10వేలు, గుడిమల్కాపురం ఎంపీటీసీ శివరాత్రి కవితా సాగర్ రూ.20 వేలు, వైస్ ఎంపీపీ రాజు నాయక్ రూ.5 వేలు, పిఎసిఎస్ మాజీ చైర్మన్ గడ్డం మురళీధర్ రెడ్డి రూ.5 వేలు,మాజీ ఎంపీటీసీ బానోతు నరేష్ రూ.5 వేలు, మాజీ సర్పంచ్ పాండురంగ నాయక్ రూ .6 వేలు,జగ్రామ్ నాయక్రూ.5 వేలు.. బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు అందరూ కలిసి రూ.80 వేల రూపాయలను కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, మాజీ ఎంపీటీసీలు దోటి జంగయ్య, పెంటయ్య, ఈసం యాదయ్య, దశరథ నాయక్, మాజీ సర్పంచులు చిత్రసేనారెడ్డి, దోనూరి శేఖర్ రెడ్డి, జక్కర్తి పాపయ్య, కట్టెల బిక్షపతి, యాదిరెడ్డి, కొండ శీను, సైదులు పాల్గొన్నారు

## చెరువు శిఖం భూములను తనిఖీ చేసిన ప్రభుత్వ అధికారులు





టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మందమర్రి ఊర చెరువు శిఖం పరిధిలో భూములను ఇరిగేషన్, రెవెన్యూ శాఖల అధికారులు శుక్రవారం సమగ్ర సర్వే నిర్వహించారు. ఇటీవల కాలంలో చెరువు భూమి కబ్జాలపై, అక్రమాలపై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియా వేదిక తోపాటు పలు పత్రికల్లో సైతం వార్త కథనాలు ప్రచురితం కాగా ఈ నేపథ్యంలో నిర్వహించిన చెరువు శిఖం భూమి సమగ్ర సర్వే పట్టణ వ్యాప్తంగా చర్చనీయమైంది. ఈ సందర్భంగా ఇరిగేషన్ శాఖ రమ్య మాట్లాడుతూ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చెరువు శిఖం పరిధిలో ఉన్న భూములు, ఎఫ్టిఎల్, బఫర్ జోన్ హద్దుల కొలతలపై సర్వే నిర్వహించమని తెలిపారు. ప్రస్తుతం పూర్తి సమగ్ర సర్వే చేపడుతున్నామని, సర్వే పూర్తయిన తర్వాత రెవెన్యూ అధికారులకు అందజేస్తామన్నారు. రెవెన్యూ అధికారి ఆర్ఐ గణపతి రాథోడ్ మాట్లాడుతూ, సర్వే కొనసాగుతుందని, సర్వేలో పూర్తి నిజాలను వెలికి తీసి, జిల్లా పాలన అధికారికి నివేదిక అందజేస్తామన్నారు. శనివారం పూర్తిస్థాయిలో సర్వే ఉంటుందని తెలిపారు.

## జి జి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బాలమణికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్



**తండ్రి బాలయ్య సిఆర్పిఎఫ్ జవాన్ ప్రేరణ వల్లే లక్ష్యసాధన**

**క్రీడారంగంలో, ఎన్సిసిలో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తూ**

**మంత్రి, ఉన్నత విద్యావంతుల చేతుల మీదుగా ప్రశంసలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న బి. బాలమణి ఫిజికల్ ఎడ్యుకేషన్ లో డాక్టరేట్ సాధించారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్య బి. సునీల్ కుమార్ పర్యవేక్షణ లో "ఎఫెక్ట్ ఆఫ్ సెలెక్టెడ్ ట్రైనింగ్ మెథడ్స్ ఆన్ మోటార్ ఫిట్నెస్ డెవలప్మెంట్ ఎమాంగ్ కాలేజ్ లెవెల్ వాలీబాల్ ప్లేయర్స్ ఇన్ నార్త్ తెలంగాణ రీజియన్ ఇన్ రిలేషన్ టు దేర్" పెర్ఫార్మెన్స్ అనే అంశం పై 2018లో నమోదు చేసుకుని 2024 సెప్టెంబర్ 13న డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. బి. బాలయ్య, శాంతమ్మల నాల్గవ సంతానంగా డాక్టర్ బి. బాలమణి హైదరాబాద్ లోనే పుట్టి పెరిగారు. ఆమె తండ్రి వృత్తిరీత్యా సిఆర్పిఎఫ్ జవాన్ కావడం వల్ల ఆ క్రమశిక్షణ, పట్టుదల ఆమెను ఉన్నత చదువుల వైపు నడిపించాయి. ఆ ప్రేరణ వల్లే డాక్టర్ బి. బాలమణి వృత్తిరీత్యా ఫిజికల్ డైరెక్టర్ గా 25 సంవత్సరాలుగా కొనసాగుతూనే ఎన్సిసి ఏఎన్ఓ అధికారిణిగా కెప్టెన్ ర్యాంక్ హోదాను పొందారు. ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులను క్రీడారంగంలోనూ, ఎన్సిసి విభాగంలోనూ రాష్ట్ర, జాతీయస్థాయి లో ప్రాతినిధ్యం వహించిన విద్యార్థులను వివిధ పోటీలలో స్వర్ణ, రజత, కాంస్య పతకాలను సాధించేలా శిక్షణనిచ్చిన ఘనత బాలమణికే దక్కుతుంది. ఉన్నతమైన డిగ్రీ డాక్టరేట్ ను అందుకుని నేటికీ తాను విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. డాక్టర్ బాలమణి విశిష్ట సేవలను గుర్తించిన తెలంగాణా హైయర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ 2024 విద్యా సంవత్సరానికి ఉత్తమ ఫిజికల్ డైరెక్టర్ గా ఎంపికై రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ బాలమణిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## తెలంగాణ యూనివర్సిటీ భూముల జోలికి వస్తే ఖబర్దార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కబ్జాకు గురవుతున్న తెలంగాణ యూనివర్సిటీ భూములను కాపాడాలని పి.డి.ఎస్.యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీలో ఆర్ట్స్ కాలేజ్ ముందు పి.డి.ఎస్.యూ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంల విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గతంలో యూనివర్సిటీ భూములను కబ్జా చేస్తుంటే పి.డి.ఎస్.యూ గా పోరాటం చేసి కోర్టులో కేసు గెలవడానికి కూడా పి.డి.ఎస్.యూ కృషి చేసిందని, ఇప్పుడు యూనివర్సిటి భూమిని హైకోర్టులో కేసు వేసి అన్యాయంగా అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ గుప్పిట్లోకి తెచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. దీన్ని మేం చూస్తూ ఊరుకోమని తెలంగాణ యూనివర్సిటీ సాధించుకున్న విద్యార్థులుగా మళ్ళీ యూనివర్సిటీ భూములను కాపాడుకోవడానికి మేము మరో ఉద్యమానికి సిద్ధం అనే హెచ్చరించారు. యూనివర్సిటీ భూముల జోలికి వస్తె ఖబర్దార్ ఒక్క అంగుళం భూమిని కూడా వదిలే ప్రసక్తే లేదు, ఎంతటి వాళ్ళకైనా ఎదురు వెళ్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ పి.డి.ఎస్.యూ నాయకులు రవీందర్, బిందు, హనుమాండ్లు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట వీరుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు పట్టణ మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణ మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరై కొండ లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి, ఘనంగా నివాళులు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధన కోసం మంత్రి పదవికి రాజీనామా చేసిన గొప్ప నాయకుడని, తెలంగాణ జాతిపిత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అని కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలను కొనియాడారు. నేటి యువత కొండా లక్ష్మణ్ బాపూజీ ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్యాంసుందర్, ఇంచార్జ్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ బంగారి శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్లు జి రాజేందర్, ఏ రాణి, హెల్త్ అసిస్టెంట్ యంఎ సమీర్, ఇన్చార్జి టౌన్ మిషన్ కోఆర్డినేటర్ ఏ రఘురాం, సిస్టం మేనేజర్ ఏ శిరీష్, డేటా ప్రాసెసింగ్ ఆఫీసర్ బి శ్యాంబాబు, సిస్టమ్ అసిస్టెంట్ వి ప్రభాకర్ రెడ్డి, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ యం గోపికృష్ణ, ఈచునూరి రవీందర్, ఆర్పీలు బి అరుణ, జ్యోతి, లక్ష్మి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

**ఏరియా జిఎం కార్యాలయంలో**

సింగరేణి ఏరియా జిఎం కార్యాలయంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఏరియా జిఎం జి దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరై, కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ కోసం తన సర్వస్వాన్ని ధారపోసి, వృద్దాప్యంలో కిరాయి ఇంట్లో జీవించిన గొప్ప నాయకుడని కొనియాడారు. ఈకార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ కార్యదర్శి కంది శ్రీనివాస్, సిఎంఓఏఐ ఏరియా కార్యదర్శి పైడీశ్వర్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం ఆసిఫ్, జిఎం కార్యాలయ హెచ్ఓడి లు, సిబ్బంది పాల్గొన్నారు.

## డి.ఐ.జి జోన్ 2 లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్**

కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు డి.ఐ.జి జోన్ 2 కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మేనేజర్ టి. రాజప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కొండ లక్ష్మణ్ బాపూజి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రేంజ్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంపీ అరవింద్‌కు వినతి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ టీ ఎం ఎస్ ఆర్ యు నిజామాబాద్ జిల్లా అధ్యక్ష కార్యదర్శి శ్రీనివాస్ రాజు, లక్ష్మీకాంత్ అధ్వర్యంలో కార్మికుల సమస్యలపై ఎంపీ అరవింద్ ద్వార కేంద్ర కార్మిక మంత్రికి విజ్ఞాపాన పత్రం అందజేశారు. ప్రధాన డిమాండ్లలో మెడికల్ రిప్రజెంటేటివ్‌లకు చట్టబద్ధమైన పని నియమాలు, 2017లో ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీని అమలు చేసి కార్మికులను ఉద్యోగం నుంచి తొలగించడం, ధూర ప్రాంతాలకు బదిలీలు చెయ్యడం బేషరతుగా ఆపవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, సబ్యులు ఆర్. శ్రీనివాస్, సంపత్, సంతోష్, గంగా మోహన్, శ్రీకాంత్, నరేందర్, సతీష్ పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమనికి ఊపిరిపోసిన గొప్ప తెలంగాణవాది బాపూజీ



**ఎమ్మెల్యే ధన్పాల్ - సూర్యనారాయణ గుప్తా**

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

స్వాతంత్ర సమరయోధుడు, తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమకారులు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో వినాయక నగర్ విగ్రహాల పార్కులో నిర్వహించిన జయంతి ఉత్సవాలలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా బిజెపి నాయకులు, పద్మశాలి సంఘ పెద్దమనుషులతో కలిసి బాపూజీ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతు బాపూజీ భారతమాత బానిస సంకెళ్లు తెంచడానికి స్వతంత్రోద్యమ సమయంలో క్విట్ ఇండియా, వందేమాతరం ఉద్యమలలో కీలకంగా పని చేసారని, స్వాతంత్రం అనంతరం హైదరాబాద్ సంస్థానంగా తెలంగాణ బిడ్డల పై జరుగుతున్న అఘాత్యాలకు, అకృత్యాలకి నిరసనగా నిజాం రాజుకి ఎదురు తిరిగి తెలంగాణ రైతంగా పోరాటంలో నిజాం అక్రమంగా నిర్భందించిన నాయకులకు అండగా నిలిచిన మహనీయులు బాపూజీ అని అన్నారు బాపూజీ ఎమ్మెల్యేగా, ఎంపీగా సేవాలాందించి సహకార సంఘాల రూపాకల్పనకు నాంది పలికి చేనేత, కుల వృత్తులను సహకార రంగంలోకి తెచ్చి వాటిని అభివృద్ధి చేసిన ఘనత బాపూజీది అన్నారు. దేశంలో సైకిల్, పాదయాత్రలకు శ్రీకారం చుట్టిన మహనీయులు బాపూజీ అని మూసి వరదల సమయంలో 220 మైల్లు పాదయాత్ర చేసి పునరావాస కేంద్రాలను స్వయంగా పర్యవేక్షించడం జరిగిందని అది ఆయన సేవకు నిదర్శనం అన్నారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమానికి ఊపిరి పోసిన మహనీయులు ప్రతేక తెలంగాణ కోసం తన మంత్రి పదవిని గడ్డి పోచల భావించి రాజీనామా చేసిన వ్యక్తి బాపూజీ అని అన్నారు. తెలంగాణ వస్తే మన బతుకులు బాగుపడతాయి అని 96 ఏళ్ల వయసులో కూడా ఎముకలు కొరికే చలిలో ఢిల్లీలో జంతర్ మంతర్ లో దీక్ష చేసిన గొప్ప తెలంగాణ వాది కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం కొండా లక్ష్మణ్ బాపూజీ ఉద్యమ పోరాటస్ఫూర్తిని గుర్తించి అతని పేరు మీద పోస్టల్ స్టాంప్ ను విడుదల చేయడం తెలంగాణ బిడ్డలందరం గర్వించదగ్గ విషయం అన్నారు. నేటి యువతరం లక్ష్మణ్ బాపూజీని ఆదర్శంగా తీసుకోవాలని, ఆయన ఆకాంక్షలను నెరవేర్చే విదంగా బంగారు తెలంగాణ కళ సాకారం కోసం పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్పొరేటర్లు, పద్మశాలి సంఘం పెద్దలు, ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ దేశ ప్రతిష్టకు అవమానం కలిగేలా మాట్లాడారు

**నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ దేశాన్ని, దేశ ప్రతిష్టకు అవమానం కలిగేలా మాట్లాడారని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ఆరోపించారు. నిజామాబాద్ భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఎస్సీ మోర్చా అధ్యక్షుడు బి ఆర్ శివప్రసాద్ అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరైన అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ రాహుల్ గాంధీ దేశ ప్రతిష్టకు అవమానం కలిగేలా మాట్లాడారన్నారు. రాహుల్ గాంధీ మాట్లాడే మాటలు దేశం లోనే కాదు దేశం బయట కూడా భారతదేశ సార్వభౌమాధికారనికి, దేశ భద్రతకు భంగం వాటిల్లే విధంగా ఉన్నాయని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడల్లా రిజర్వేషన్ల గురించి మాట్లాడుతూ ప్రజలను మోసం చేస్తూ విదేశీ పర్యటనలకు వెళ్ళినప్పుడు రిజర్వేషన్ల తొలిగింపు గురించి మాట్లాడటం దేశంలో సామాజికవర్గాలల్లో అల్లర్లు సృషించేలా ఉన్నాయని, అదేవిధంగా రాహుల్ గాంధీ విదేశీ పర్యటనలకు వెళ్లిన ప్రతిసారి సంఘ విద్రోహక వ్యక్తులను కలుస్తూ దేశాన్ని విడగొట్టే విధంగా ఆయన చర్యలు ఉన్నాయని దుయ్యబట్టారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబెడ్కర్ ను 1952, 1954లో ఓడగొట్టి ఆయనను అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ 1975లో భారత రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి అధికార దాహంతో భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, పార్లమెంట్ సెంట్రల్ హాల్లో బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్ర పటాన్ని పెట్టకుండా అవమానించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ, అప్పుడు ఉన్న పరిస్థితుల్లో అద్వానీ, వాజపాయ్ కొట్లాడి సెంట్రల్ హాల్ లో అంబేద్కర్ ఫోటోని పెట్టించారని ఆయన గుర్తు చేశారు. అధికార దాహం కొరకు 100 పై చిలుకు సార్లు రాజ్యాంగాన్ని మార్చటం జరిగిందని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సందీప్, కుమార్, సంజీవ్, పవర్ సాయినాథ్, బాలకృష్ణ, క్యాప్టెన్ రాజు, కిరణ్, లతో పాటు మోర్చ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అన్న ప్రసాదాలతో పాటు రక్తదాన శిబిరాలు నిర్వహించాలి

**రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ బుస్సా ఆంజనేయులు**



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

జిల్లాలో తీవ్ర రక్తకొరత ఉన్న కారణంగా దేవి నవరాత్రులు నిర్వహిస్తున్న యువకులు దేవీమాత మండపాల వద్ద అన్నప్రసాదాలతో పాటే స్వచ్ఛంద రక్తదాన శిబిరాలు కూడా ఏర్పాటు చేయాలని నిజామాబాదు రెడ్ క్రాస్ సొసైటీ చైర్మెన్ బుస్స ఆంజనేయులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. రక్తదాన కార్యక్రమాల వల్ల తలసేమియాతో బాధ పడుతున్న పిల్లలతో పాటు డెంగ్యూ బారిన పడిన వారి ప్రాణాలు కాపాడే అవకాశం కలుగుతుందన్నారు. రెడ్ క్రాస్ కుటుంబ సభ్యులు, మండల డివిజన్, జిల్లా కమిటీల బాధ్యులు రక్తదాన శిబిరాలు నిర్వహించేలా చొరవ చూపాలని ఆంజనేయులు కోరారు.

## జిల్లాస్థాయి యువజనోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్ పాల్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జిల్లా యువజన క్రీడాశాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన జిల్లా స్థాయి యువజనోత్సవలకు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మొదట ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతు.. భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహనీయులు స్వామి వివేకానంద అని అలాంటి మహనీయులు అందరికి ఆదర్శం అన్నారు. ఆ మహనీయుని జయంతి సందర్బంగా 28వ జాతీయ యువజనోత్సవాలలో భాగంగా మన జిల్లాలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి యువజనోత్సవాలు నిర్వహించడం గొప్ప విషయం అన్నారు. విద్య అంటే చదువు ఒక్కటే కాదు.. వ్యక్తిలో ఉండే కళ నైపుణ్యాలను కూడా విద్యగా భావించాలన్నారు. భారతదేశం అంటేనే వివిధ సంస్కృతి, సంప్రదాయాల కళ నైపుణ్యాలకు పెట్టింది పేరు అని, తెలంగాణ యాసకు, జానపడానికి ఒక గొప్ప చరిత్ర, ప్రాముఖ్యత ఉందన్నారు. అలాంటి అంతరించి పోతున్న కళలు జానపద గేయం, నృత్యలు, కవిత్వం వంటి కళ, నైపుణ్యలను వెలికితిసేందుకు నిర్వహిస్తున్న ఈ యువజనోత్సవాలకు తను రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి ఉత్సవాల వల్ల విద్యార్థుల్లో ప్రతిభ, నైపుణ్యలను వెలికితీయడమే కాకుండా మానసిక, శారీరక దృఢత్వానికి కూడా ఎంతో దోహదపడతాయన్నారు. ప్రతి పోటీలో గెలుపు, ఓటములు సహజం అని గెలుపునకు పొంగిపోకుండా, ఓటమికి క్రుంగి పోకుండా గెలిచినవారు ఉన్నత స్థాయికి వెళ్లేలా, ఓడిన వారు లక్ష్యసాధన దిశగా ప్రయత్నించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి జె. ముత్తన్న, ఎన్ వై కే కోఆర్డినేటర్ శైలి, క్రీడాకారులు కళాకారులు, విద్యార్థులు, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు బైకులు ఢీ ఇద్దరు మృతి

**టైమ్స్ ఆఫ్ వార్త - మునుగోడు**





మునుగోడు మండలం సొల్లేడు గ్రామం శివారులో ఘోర రోడ్డు ప్రమాదం శుక్రవారం చోటు చేసుకుంది. రెండు బైకులు ఎదురుఎదురుగా ఢీకొనడంతో అక్కడికక్కడే ఇద్దరు యువకులు మృతి చెందారు. మునుగోడుకు చెందిన రేవల్లి నాగరాజు. మర్రిగూడ మండలం నర్సిరెడ్డి గూడానికి చెందిన కీలకత్తి ఆంజనేయులు మృతి చెందారు. మరో వ్యక్తి బొమ్మన గోని నరేష్ కు తీవ్ర గాయాలు కావడంతో నలగొండ ప్రభుత్వాసుపత్రికి 108 ద్వారా తరలించారు

## టౌన్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి సంక్షేమ పథకాలు, బెల్ట్ షాపుల నిషేధంపై సమావేశం



**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లో. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు శాసనసభ్యుల ఆదేశానుసారము సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సమావేశము ఏర్పాటు చేయడమైనది. గ్రామాల వారీగా గ్రామ అభివృద్ధి కమిటీలను వేసుకొని గ్రామములో మౌలిక సదుపాయాలు మద్యపాన నిషేధం కరెంట్ మంచినీటి సరఫరా ప్రాథమిక విద్య ఆరోగ్యం త్రాగునీటి సమస్య వైద్యం తదితర మౌలిక వనరులను ప్రజలకు ఎలా అందివ్వాలని ఎమ్మెల్యే ఆదేశాలను చర్చించి నిర్ణయం తీసుకున్నారు. గ్రామ అభివృద్ధి కమిటీల ద్వారానే ప్రణాళికలను తయారు చేసుకొని ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు అందించే విధంగా కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎమ్మెల్యే ఆదేశాలను డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ మాట్లాడుతూ చెప్పారు . గ్రామ అభివృద్ధి కమిటీలను ఎన్నుకున్నా. ఈ కార్యక్రమములో గ్రామ శాఖ అధ్యక్షులు జక్కిడి చంద్రారెడ్డి అధ్యక్షతన చేశారు. ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కరెంటు శ్రీనివాస్ నాయక్ మాజీ ఎంపీపీ గుత్త ఉమాదేవి ప్రేమ్చందర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి సభ్యురాలు వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్ జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కరెంటుఓతు బిక్షపతి నాయక్, డిసిసి కార్యదర్శి లు ఏపూరి సతీష్, నోముల మాధవరెడ్డి , మాజీ మండలాధ్యక్షులు ఎండి నయీమ్ షరీఫ. సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి . ఎండి అక్బర్ అలీ. రాస మల్ల యాదయ్య కత్తుల లక్ష్మయ్య ఏర్పుల సుదర్శన్ మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ . సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ చిలుకూరి శ్రీనివాసులు మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు చిలువేరు కృష్ణ బీసీ సెల్ మండల అధ్యక్షులు రాతుపల్లి యాదయ్య భూపని బలరాములు అందే యాదయ్య. ఉప్పల రాజయ్య రాస మల గాలయ్య జక్కల యాదయ్య . పి ఎస్ సి ఎస్ డైరెక్టర్ ఉప్పల కృష్ణ ఉప్పల వెంకటేష్. చిలువేరు రమేష్. అందే నరేష్ యాదవ్. ఉప్పల నాగరాజు. గునిగంటి రాజు గౌడ్ . సింగం కృష్ణ. ఉప్పరగొని యాదయ్య. ఎండి ముస్తఫా ఖాన్. జక్క నాగభూషణం. చిలువేరు అంజయ్య. మీనుగు గోపాల్. ఎండి యూసఫ్ ఖాన్. బల్గూరి శివ. రాస మల్ల వీరస్వామి. కట్ట గాలిబ్ రోషన్. గుండమాల్ల మల్లేష్ .బొమ్మరబోయిన రవి. రాస మల్ల సంపత్. రాస మల్ల సత్తయ్య. కడారి యశ్వంత్ నీళ్ల లింగస్వామి. బద్దుల యాదగిరి. ఇటుకల రామకృష్ణ. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని తమ సూచనలు సలహాలు ఇచ్చారు.

## అక్రమ నిర్మాణాలు తొలగింపు



**టైమ్స్ ఆఫ్ వార్త- మందమర్రి**

పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో కాలువలపై నిర్మించిన అక్రమ నిర్మాణాలతో భగత్ సింగ్ నగర్ ఇతర ఇళ్లల్లోకి మురికినీరు ప్రవేశించడంతో ప్రజలు అనారోగ్యం పాలు అవుతూ, ఇబ్బందులు పడుతున్నామని వచ్చిన ఫిర్యాదుల మేరకు పట్టణ మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శుక్రవారం అక్రమ కట్టడాలను తొలగించారు. రెండు రోజుల క్రితం కట్టడాలు తొలగించేందుకు మున్సిపల్ సిబ్బంది సమాయత్తం కాగా, వ్యాపారస్తులు రెండు రోజులు గడువు కావాలని కోరారు. వారి కోరిక మేరకు రెండు రోజులు గడువు ఇవ్వగా, నేడు కాలువల పై అక్రమంగా నిర్మించిన నిర్మాణాలను మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారిని ఎం తిరుపతమ్మ ఆధ్వర్యంలో జెసిబి సహాయంతో తొలగించారు. ఈసందర్భంగా పట్టణ ఏఎస్ఐ ఎన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రెవెన్యూ అధికారి పి కృష్ణ ప్రసాద్, శానిటరీ ఇన్స్పెక్టర్ ఎం శ్యాంసుందర్, ఇంచార్జ రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ ఈ వసంత్ లు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
28-09-2024


## హైదరాబాదులోని పీపుల్స్ ప్లాజా లో ఎగ్జిబిషన్




### పుట్టపాక ఖుషి శ్రీ టైం,డై హ్యాండ్లూమ్స్ ఇక్కత్ ప్రొడక్షన్ వారి చేనేత ప్రదర్శన అమ్మకం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి భువనగిరి

సరస్ ఫెయిర్,ఆధ్వర్యంలో ఎగ్జిబిషన్ పుట్టపాక ఖుషి శ్రీ టై,డై హ్యాండ్లూమ్ నిర్వహించారు. ఎగ్జిబిషన్లో పుట్టపాక చేనేత వస్త్రాలను ప్రదర్శించారు. పుట్టపాక లో తయారై తేలియా రుమాల్,వస్త్రాలను సిల్క్ చీరలు,ఫ్యాబ్రిక్ డ్రెస్ మెటీరియల్,దుప్పట,డబుల్ ఇక్కత్,సారీస్ సికో,సిల్క్ ఫ్యాబ్రిక్ ఇక్కత్ టాప్స్,ఇక్కత్ టవల్స్ ఇక్కత్ లుంగీలు. ఇక్కత్ బెడ్ షీట్స్,వస్త్రాలను అమ్మకం చేస్తున్నారు. ఈ ఎగ్జిబిషన్లో గజం స్వప్న,గడ్డం వెంకటయ్య,సిసి,సంస్థాన్ నారాయణపురం మండల పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు గజం శ్రవణ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజన అభినందనీయం..

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



విద్యార్థులు తమలో దాగిన సృజనప్రతిభను లేఖల ద్వారా, కవితల ద్వారా అక్షరరూపంలో అందించడం అభినందనీయమని సిర్పూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. సత్యనారాయణ అన్నారు. పత్తిపాక ఫౌండేషన్, గరిపెల్లి ట్రస్టు ఆధ్వర్యంలో బడిపిల్లల సృజనాత్మక రచనా శిల్పశాల, అవ్వా తాతలకు ఉత్తరం రాద్దాం రండి కార్యక్రమం పాఠశాలలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర స్థాయిలో వివిధ పాఠశాలల్లో నిర్వహించిన ఈ సృజన కార్యశాల సిర్పూర్ లోనూ నిర్వహించిన సంస్థలకు ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులలో భావుకత, ఆలోచనల సాంద్రత అంతర్గతంగా దాగి ఉంటుందనీ, ఉపాధ్యాయులు వాటిని వెలికి తీసానపుడు అద్భుత రచనలు వెలువడుతాయని తమ పాఠశాల విద్యార్థులు నిరూపించారన్నారు. పాఠశాలలో లేఖాసృజనలో సుమారు నలభయైదు మంది విద్యార్థులు పాల్గొని తమ కుటుంబంలోని తాత నానమ్మ అమ్మమ్మ అమ్మ నాన్న లకు తమ మనసులోని భావనలు పంచుతూ, వారితో తమకున్న ఆత్మీయతను అనుబంధాలను అక్షరాలలో వ్యక్తం చేయడం మంచి పరిణామమన్నారు. దీని వలన వారు జీవిస్తున్న ప్రస్తుత సమాజంలో కుటుంబ విలువలను పిల్లలు గుర్తించినట్లందని వారన్నారు. ఇంత చక్కని కార్యక్రమాన్ని తమ సిర్పూర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన, శిల్పశాల కన్వీనరు, తెలుగు ఉపాధ్యాయులు డాక్టర్ కాసర్ల నరేశ్ రావును అభినందించారు. ఈ సందర్భంగా ఇందూరుజిల్లా బాలసాహిత్య వేదిక అధ్యక్షులు, ప్రముఖ కవి, ఈ కార్యశాల కన్వీనరు డాక్టర్ కాసర్ల మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుంచే పిల్లల్లో సృజనశీలతను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాల వలన విద్యార్థులు బాధ్యతగల పౌరులుగా, ఆలోచనా శీలురుగా రాణిస్తారన్నారు. కుటుంబం లోని పెద్దల పట్ల తమకున్న అనుబంధాన్ని, పిల్లలు లేఖల ద్వారా చక్కగా వ్యక్తం చేసారనీ,దీని వలన వారి కుటుంబ బాంధవ్యం మరింత బలపడుతుందనీ, ఈ ఉత్తరాలు వాళ్ళ ఇళ్ళకు పోస్టుద్వారా త్వరలో పంపనున్నామన్నారు. పిల్లు రాసిన ఈ లేఖలతో "సిరిలేఖలు" అనే పుస్తకాన్ని సిరిపురం పాఠశాల నుండి తీసుకురానున్నామన్నారు. తమ పాఠశాలకు ఈ అవకాశం ఇచ్చిన కేంద్ర సాహిత్యఅకాడమి బాలసాహిత్య అవార్డు గ్రహీతలు డాక్టర్ పత్తిపాక మోహన్ కు, చొక్కాపు వెంకట రమణకు, బాలసాహితీవేత్తలు గరిపల్లి అశోక్, డాక్టర్ సిరిచందనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సభలో విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు ప్రధానోపాధ్యాయులు అందజేసారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యామల, మోహన్, గాయత్రి, అక్బర్ బాషా, డాక్టర్ హజారే శ్రీనివాస్, టి. లలిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# మండల అధ్యక్షుడిగా కారంటోతు శ్రీను



### కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్వర్తంలో కారంటోతు శ్రీను నాయక్ శాలువతో సత్కరించారు

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

సమస్తాన్ నారాయణపూర్ కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్షుడుగా ఎన్నికైనా సందర్భముగా చిమిర్యాల కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్వర్తంలో కారంటోతు శ్రీను నాయక్ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో శ్రీను నాయక్ మాట్లాడుతు మునుగోడు నియోజకవర్గ అభివృద్ధిప్రదాత రాజగోపాలరెడ్డి నాయకత్వములో ప్రతీఒక్క గ్రామనా బెల్టుషాపుల నియంత్రనగా పెట్టుకున్న కార్యక్రమాన్ని ప్రతీఒక్క గ్రామానా పాటించాలని.పార్టీబాలోపేతానికి ప్రతీఒక్కరు ఛాయశక్తికృషి చేసి ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధిపథకాలను నిజమైన అర్హులకు లబ్ధి పొందేలా చూ చించారు.అదేవిధంగ చిమిర్యాల గ్రామ అభివృద్ధి కమిటి ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యాక్షులు మందుల బాలకృష్ణ .జిల్లా కార్యదర్శి ఏపూరి సత్తీష్ .మండల నాయకులు సుర్వి ముత్యాలు .మాజీ సర్పంచ్ జైపాల్రెడ్డి.ఉప సర్పంచ్ సుర్వి రాజు .ఐ ఎన్ టీ యు సి అధ్యక్షులు దౌల గణేష్.సుర్వి నరేష్.ఆరుట్ల దుర్గయ్య.సుర్వి రాములు.కేసాని గణేష్..తధితరులు పాల్గొన్నారు.

# మండల విశ్వహిందూ పరిషత్ కమిటీ ఎన్నిక

### కార్యదర్శి గా పట్నం బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా రాసమల్ల ముత్యాలు







టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలంలో విశ్వహిందూ పరిషత్ మండల అధ్యక్షులు ఐతరాజు స్వామి ఆధ్వర్యంలో ఉపాధ్యక్షులు కార్యదర్శులను ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమానికి జిల్లా సహాయ కార్యదర్శి శేఖర్ విచ్చేసి మండల కార్యదర్శిగా పట్నం బాలకృష్ణ, ఉపాధ్యక్షులుగా రాసమల్ల ముత్యాలు ను ప్రకటించారు.ఈ సందర్భంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ హిందువుల కోసం హిందూ ఐక్యత కోసం ప్రతినిత్యం పోరాడుతామన్నారు, హిందువుల చైతన్యం కోసం మండల స్థాయి నుండి దేశ స్థాయి వరకు ధర్మం గా పనిచేస్తామని తెలిపారు,మా సహాయ సహకారాలు విశ్వహిందూ పరిషత్ సమస్త కు కట్టుబడి పనిచేస్తామని పేర్కొన్నారు.

# మగ్గిడి జిల్లా పరిషత్ హై స్కూల్ వాలీబాల్ రికార్డ్



### బాల బాలికల విభాగంలోనూ మగ్గిడి జట్లు విజేతలే

### మాజీ మేయర్, సొసైటీ అధ్యక్షుడు సంజయ్ చేతుల మీదుగా ట్రోఫీల బహూకరణ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ లో మగ్గిడి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు సత్తాను చాటారు. మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ స్మారకార్థం నిర్వహించిన జిల్లా స్థాయి అంతర్ పాఠశాలల క్రీడా పోటీల్లో భాగంగా పదుల సంఖ్యలో వివిధ పాఠశాలల జట్లు ఈ టోర్నమెంట్లో ప్రాతినిధ్యం వహించాయి. అయితే బాలికల విభాగంలోనూ బాలుర విభాగంలోనూ మగ్గిడి జిల్లా పరిషత్ హై స్కూల్ జట్లు పై చేయిగా నిలిచాయి. ముందుగా బాలికల విభాగంలో వరుసగా నాలుగు మ్యాచ్లలో ప్రత్యర్థులను ఓడించి ఫైనల్ కు చేరుకున్న మగ్గిడి జడ్.పి.హెచ్.ఎస్ బాలికల జట్టు తుది పోరులో బాల్కొండ జట్టును 7 - 25 పాయింట్ల తేడాతో ఓడించి ఏకపక్ష విజయం సాధించి డిఎస్ మెమోరియల్ వాలీబాల్ ఛాంపియన్షిప్ ను కైవసం చేసుకున్నారు. అదేవిధంగా బాలుర విభాగంలో సైతం వరుస విజయాలతో దూసుకెళ్లిన మగ్గిడి జెడ్పిహెచ్ఎస్ బాలుర జట్టు తుది పోరులో గన్నారం జడ్పీహెచ్ఎస్ జట్టుతో తలపడింది. ఈ రెండు జట్ల మధ్య జరిగిన ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠ భరితంగా సాగింది. చివరికి ఆట ముగిసే సమయానికి గన్నారం జట్టు 24 పాయింట్లు సాధించగా మగ్గిడి జట్టు 31 పాయింట్లు సాధించి టోర్నీ ఛాంపియన్ గా నిలిచింది. ఈ సందర్భంగా నిజామాబాద్ నగర మాజీ మేయర్, నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ అధ్యక్షుడు ధర్మపురి సంజయ్ చేతుల మీదుగా ట్రోఫీ లతోపాటు చేరో పదివేల రూపాయల నగదు బహుమతులను అందజేశారు. విద్యార్థులను క్రీడారంగంలో ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న ఫిజికల్ డైరెక్టర్ మధును ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సభ్యుడు డి. సాయిలు, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు టీ విద్యాసాగర్ రెడ్డి, ఫిజికల్ డైరెక్టర్లు అమర్ వీర్ రెడ్డి, విజయ్ కుమార్ మోరే, సురేష్, మరియాదాస్ తదితరులు పాల్గొన్నారు.

# నారాయణపురంలో నూతన ఉష డయాగ్టిక్ సెంటర్ ప్రారంభం

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



నారాయణపురం మండల కేంద్రంలో నూతనంగా ఉష డయాగ్నిక్ సెంటర్ ను నారాయణపురం మాజీ ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,స్థానిక ఎస్సై జగన్,మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్,ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బచ్చనగోని గాలయ్య,కత్తుల లక్ష్మయ్య,బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తెలంగాణ బిక్షం,మహ్మదాబాద్ మాజీ సర్పంచ్ ప్రవ ఓుఖ రెడ్డి,కట్టెల బిక్షం,ఎడ్ల సత్తయ్య,మల్ల యాదిరెడ్డి,రాసాల వెంకటేశం,ఉప్పల నాగ రాజు,సికిలమెట్ల ప్రభాకర్,తదితరులు పాల్గొన్నారు

# కొనసాగిన ఎస్టీయు సభ్యత్వ నమోదు




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

స్టేట్ టీచర్స్ యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎడపల్లి, రెంజల్ మండలంలలో వివిధ పాఠశాలలను సందర్శిస్తూ ఉపాధ్యాయుల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏఎస్ ధర్మెంధర్, చీమల శ్రీకాంత్ లు మాట్లాడుతూ...ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాలు,ఉపాధ్యాయులు సంవత్సరాల తరబడి కోరుతా ఉంటే ప్రభుత్వం అశాస్త్రీయమైన రేషనలైజేషన్ ఉత్తర్వులను అమలు చేయాలని పిల్లల సంఖ్యపరంగా ఉపాధ్యాయులను నియమించాలని ఉత్తర్వులు ఇవ్వడం అసంబద్ధమని దానిని వెంటనే ఉప సంహరించు కోవాలని వారన్నారు. 60మంది విద్యార్థుల వరకు ఇద్దరే ఉపాధ్యాయులు బోధించాలని పేర్కొనడం అశాస్త్రీయమని. ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంతో సంబంధం లేకుండా ప్రతి తరగతికి ఒకఉపాధ్యాయుడు కేటాయించాలని అన్ని ప్రాథమిక పాఠశాలకు ప్రధానో పాధ్యాయుడు పోస్ట్ మంజూరు చేసి ప్రాథమిక పాఠశాలలను బలోపేతం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బదిలీ అయి రిలీవ్ కానీ టీచర్లను వెంటనే రిలీవ్ చేయాలని వారిని రిలీవ్ చేసిన అనంతరమే సర్దుబాటు ప్రక్రియ చేపట్టాలని కోరారు. అవసరమైన అన్ని పాఠశాలల్లో ఖాళీలను సత్వరం విద్యా వాలంటీర్లతో భర్తీ చేయాలని డీఎస్సీ నియామకంతో పూర్తిస్థాయి ఉపాధ్యాయులను నియమించాలని వారు డిమాండ్ చేశారు. బకాయి డీఏ లను వెంటనే విడుదల చేయాలని,పీఆర్సీని 51% ఫిట్మెంట్ తో ప్రకటించాలని కోరారు. ఈ సందర్భంగా పదోన్నతి పొందిన ఉపాధ్యాయులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రమేష్, ఎడపల్లి మండల అధ్యక్షులు సురేందర్,రెంజల్ మండల అధ్యక్షులు హరి కృష్ణ,వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,పాల్గొన్నారు.

# కొండ లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలు పాల్గొన్న శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బడుగు బలహీన వర్గాల స్పూర్తి ప్రదాత,స్వాతంత్ర్యసమరయోధుడు,తెలంగాణావాది స్వర్గీయ శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి సందర్భంగా శుక్రవారం బాన్సువాడలోని తన నివాసంలో శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్ర పటానికి పూలమాల వేసినివాళులర్పించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయసలహదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ శ్రీ కాసుల బాలరాజు. అనంతరం ఆయన చేసిన సేవలు గురించి కొన్ని ఆడారు. ఆయన చూపిన బాటలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో బాన్సువాడమాజీఎమ్మెల్యేకత్తెరగంగాధర్ ,బాన్సువాడపట్టణనాయకులు,ప్రజాప్రతినిధులు శ్రీ ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ కినివాళులర్పించారు..

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
28-09-2024
6

# మేము నిర్మిస్తే..మీరు కూల్చేస్తున్నారు : కెటిఆర్

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**



మూసీ నది సాక్షిగా మహా నగరంలో కెసిఆర్ లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కట్టించి ఇచ్చారని, కాంగ్రెస్ విష ప్రచారాలు, అబద్ధాలు అనడానికి మరో సాక్ష్యం ఇదేనని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ పేర్కొన్నారు. తాము నిర్మించిన నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం కూల్చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమది నిర్మాణం, కాంగ్రెస్‌ది విధ్వంసం అంటూ కెటిఆర్ ఎక్స్ వేదికగా మండిపడ్డారు. లక్షల నిర్మాణాలు తమవి అయితే, లక్షల కూల్చివేతలు మీవి అని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. ఇళ్లు కట్టలేదు అని అన్నారు.. ప్రజలను మభ్యపెట్టాం అన్నారు.. మరి లక్ష ఇళ్లు రాత్రికి రాత్రి ఎక్కడ నుంచి పుట్టుకొచ్చాయి చిట్టి అంటూ ఎద్దేవా చేశారు. మీ పాలనలో మీ అధికారులే మీ టేబుల్ ముందు పెట్టిన 'డబుల్' లెక్కలు చూసి మతిపోతుందా..? అని సిఎం రేవంత్‌రెడ్డిని అడిగారు. కెసిఆర్ నిజం, ఆయన హామీలు నిజం, ఆయన మాట నిజం అని తెలిసి మింగుడుపడటం లేదా..? అని ప్రశ్నించారు. మీ జూటా మాటలు, మీ కుట్రలకు, మీ దిమాక్ తక్కువ పనుల డ్యామేజ్ కంట్రోల్‌కు కెసిఆర్ నిర్మాణాలే దిక్కయ్యాయని విమర్శించారు. మీ నాలుకలు తాటి మట్టాలు కాకుంటే, ఇంకోసారి అబద్ధాలు మాట్లాడకండి అని కెటిఆర్ ట్వీట్ చేశారు.

# నేటి నుంచి రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు

## వివరాలు వెల్లడించిన అధ్యక్షుడు యోగా రామచంద్ర

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

నిజామాబాద్ జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 28, 29 తేదీలలో తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలు నిర్వహించనున్నట్లు అసోసియేషన్ అధ్యక్షుడు యోగా రామచంద్ర తెలిపారు. ఈ సందర్భంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల దయానంద యోగ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముందుగా రాష్ట్రస్థాయి యోగ పోటీలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి యోగ పోటీలను జిల్లా కేంద్రంలో నిర్వహించడం శుభ పరిణామం తెలిపారు. నేటి రోజుల్లో యోగా ప్రాముఖ్యత పై ప్రజల్లో అవగాహన పెరిగిందన్నారు. యోగాసనాల ద్వారా ఎన్నో రోగాలను నయం చేసుకోవచ్చని ప్రజలు గుర్తిస్తున్నారని ఆయన చెప్పారు. గతంలో ఈ యోగాను క్రీడా శాఖ విస్మరించిందని అయినప్పటికీ అందరి ప్రోద్బలంతో ఒలంపిక్ ఫెడరేషన్ ఆమోదం పొందిందని తెలిపారు. దీంతో యోగ సాధకులకు, ఈ తరం విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని ఆయన వివరించారు. అయితే ఈ నెల 28, 29 తేదీలలో శివాజీ నగర్ లోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో రెండు రోజులపాటు ఈ రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలు కొనసాగుతాయన్నారు. ఈ పోటీల ప్రారంభోత్సవానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్తా ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని చెప్పారు. అదేవిధంగా పాల్గొనే వివిధ జిల్లాల యోగ సాధకులకు మహిళా పురుషులకు, బాలబాలికలకు వేరువేరుగా



వసతి, భోజన సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. ఈ పోటీల విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బాల శేఖర్, సంయుక్త కార్యదర్శి సంగీత, కోశాధికారి భూమ గౌడ్, సభ్యులు రఘువీర్, ఉమా, తేజస్విని తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల సాధన జేఏసీ కార్యవర్గం ఎన్నిక

**టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి**

పట్టణంలోని స్థానిక సంస్థల ఎన్నికల సాధన సమితి సమావేశం శుక్రవారం పట్టణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ పూర్తి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గుడిగందుల రమేష్,ప్రధాన కార్యదర్శిగా అరుణ్ కుమార్, ఉపాధ్యక్షులు ఎండి ముజాహిద్, మాయా శ్రీనివాస్ యాదవ్, పెద్ది భార్గవ్, కోశాధికారులుగా రామంచ తిరుపతి,పాలమాకుల భీమ్సేన్ లీగల్ సెల్ సభ్యులుగా కస్తూరి శ్రీనాథ చారి,గుంట రాకేష్,సహాయ కార్యదర్శులుగా భూబత్తుల శ్రీనివాస్,సిద్దని రాజేష్, దేవులపల్లి శ్రీనివాస్ ,ప్రచార కార్యదర్శులుగా వడ్డేపల్లి సాయికృష్ణ,సోనాల్ శర్మ, సహాయక కార్యదర్శిగా మేసినని నాగేశ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ఎన్నికలు సాధించేవరకు పోరాటాల కొనసాగిస్తామని త్వరలో పోరాట కార్యాచరణను ప్రకటించి ప్రజలతో కలిసి ఉద్యమాలు చేపడతామన్నారు.



# కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు అక్రమ గుట్కా రవాణా

## భారీ గుట్కా ప్యాకెట్లు స్వాధీనం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**




బాన్సువాడ డివిజన్ పరిధిలోని జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని బిచ్కుంద మండలకేంద్రంలో గత కొన్ని సంవత్సరాలుగా భారీ అక్రమ గుట్కా రవాణా చేస్తున్న మాఫియా ఎవరికిభయపడకుండా న్యాయస్థానమే గుట్కా ప్యాకెట్లు అమ్మకాలు జరపమని ఆదేశాలు జారీచేసిందని బిచ్కుంద కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడు చెప్పడం గమనార్హం. కాగా ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే గుట్కాను అమ్మమని కోర్టు ఆదేశాలు ఇవ్వదని జనాలు స్పష్టం చేశారు. కాగా గత కొన్ని రోజులుగా అక్రమార్కులపై పోలీసులు కొరడా ఝులిపించి అవినీతిపరులకు ముచ్చెమటలు పట్టిస్తున్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొడితే, ప్రజలకు అన్యాయం చేస్తే సహించేది లేదని తమ విధులతో స్పష్టం చేస్తున్నారు. వివరాల్లోకి వెళితే కొన్ని లక్షల విలువ గల నిషేధిత గుట్కా ప్యాకెట్లను విక్రయించేందుకు బిచ్కుంద మండల కేంద్రానికి చెందిన కిరాణా అసోసియేషన్ అధ్యక్షుడితో కలిసి అక్రమ రవాణాకు సిద్ధమై కర్ణాటక రాష్ట్రంలోని బీదర్, ఔరాద్ నుండి ఐచర్ బండిలో భారీ మొత్తంలో గుట్కా ప్యాకెట్లు తెప్పించి, ఓ వ్యక్తి మండలకేంద్రం నుండి తెల్లవారుజామున ఓ వాహనంలో భారీ గుట్కా ప్యాకెట్లు డోంగ్లీ, బీర్కూర్, బోధన్‌తీసుకెళ్తున్నాడు. కాగా హజ్గుల్ పరిసర ప్రాంతంలో పోలీసులు పట్టుకున్నారు. ఆ వాహనంలో 10 లక్షల పైచిలుకు ఖరీదు చేసే గుట్కా ప్యాకెట్లు ఉంటాయనికి రాణాఅసోసియేషన్ సభ్యులగుసగుసలాడుకుంటున్నారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని, పట్టుబడిన గుట్కా ప్యాకెట్లు, వాహనాన్ని సీజు చేసినట్లు పోలీసులు వివరించారు. కాగా తెల్లవారుజామున పట్టుకున్న గుట్కా ప్యాకెట్లు నిండా ఉన్న వాహనాన్ని రాత్రి 10 గంటల వరకు సగం గుట్కా ప్యాకెట్లు సంచులు ఉండడం చూసి కిరాణా అసోసియేషన్ కొందరు సభ్యులు నివ్వెరపోయారు.అయితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుట్కా పూర్తిగా నిషేధించిందని, ప్రజల ప్రాణాలతో ఆడుతున్న గుట్కా మాఫియాపై భారీ జరిమానా విధించిఅక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# నీటి సమస్య తీర్చాలంటూ గ్రామస్తులు ఆందోళన



## నీళ్లు కావాలంటే జారీ పడాల్సిందే.. పేరుకే మిషన్ భగీరథ నల్లాలు

## కార్యదర్శికి పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదంటూ గ్రామస్తులు ఆగ్రహం

**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**

నీళ్లు కావాలంటే జారి పడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తమ సమస్యను పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదంటూ రోడ్డుపై నిరసన తెలిపారు .శుక్రవారం కోటగిరి మండలం ఎక్లాస్పూర్ క్యాంపు గ్రామంలోని ఎస్సీ కాలనీ వాసులు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టారు. కాలనీవాసులు మాట్లాడుతూ గత మూడు, నాలుగు, రోజులుగా బోరు చెడిపోయి నీళ్లు రావడం లేదంటూ పంచాయతీ కార్యదర్శి తెలిపిన పట్టించుకోవడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయ భూమిలోని బోర్లను నీరు తీసుకెళ్తే జారి పడాల్సిన పరిస్థితి నెలపొందని వాపోయారు. పేరుకే మిషన్ భగీరథ నల్లాలు ఏర్పాటుచేసిన ఇప్పటివరకు ఒక్క నీటి బొట్టు కూడా రాలేదని, అడిగితే గ్రామంలో ఉన్న రెండు వాటర్ ట్యాంకులలో ఒకటి మాత్రమే నింపాలని ఆదేశాలు ఉన్నాయని చెబుతూ సంబంధిత అధికారులు తమ కాలనీ పై వివక్షత చూపుతున్నారని వాపోయారు. పలుమార్లు మిషన్ భగీరథ అధికారులకు తెలిపిన చూసి వెళ్తున్నారే తప్ప ఇప్పటివరకు సమస్యను మాత్రం పరిష్కరించడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు స్పందించి బోరును బాగు చేసి, దానితోపాటు మిషన్ భగీరథ నీళ్లు వచ్చేలా చేసేంతవరకు కదిలేది లేదంటూ రోడ్డుపై బఠాయించారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

# పాము కాటుకి కొత్త మందు

స్విట్జర్లాండ్: ప్రపంచంలో ఏటా పాము కాటుకు లక్షన్నర మంది చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలపింది. దాదాపు 4 లక్షల మంది అంగ వైకల్యానికి కూడా గురవుతున్నారు. పాము కాటు పడ్డాక తర్వాత దాని కోరలు దిగిన చోట చుట్టుపక్కల కణజాలం నశించిపోవడంతో ఈ వైకల్యం ఏర్పడుతుందని తెలస్తోంది. కాగా దీనికి ఓ పరిష్కార మార్గాన్ని ఆస్ట్రేలియా సిడ్నీ యూనివర్శిటీకి చెందిన పరిశోధకులు కనిపెట్టారు. యూనివర్శిటీ ఆఫ్ సిడ్నీ , లివర్‌పూల్ స్కూల్ ఆఫ్ ట్రాపికల్ మెడిసిన్ శాస్త్రవేత్తలు ఒక విశేషమైన ఆవిష్కరణ చేశారు: సాధారణంగా ఉపయోగించే రక్తాన్ని పలుచగా చేసే హెపారిన్‌ను నాగుపాము విషానికి చవకైన విరుగుడుగా పునర్నిర్మించవచ్చు.

# 60 ట్రాక్టర్ల ఇసుక డంప్ సీజ్



**టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ**

పొతంగల్ మంజీరా నది నుంచి అక్రమంగా తరలించిన 60 ట్రాక్టర్ల ఇసుక డంపును శుక్రవారం సీట్ చేసినట్లు తహసిల్దార్ మల్లయ్య తెలిపారు. శనివారం మధ్యాహ్నం వేలం వేస్తామని తెలిపారు. వేలంలో పాల్గొనేవారు 5000 తాసిల్దార్ కార్యాలయంలో డిపాజిట్ చేయాలని తెలిపారు.

# వయోవృద్ధుల సంరక్షణపై ప్రత్యేక చర్యలు




## జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్

**టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

మంచిర్యాల, సెప్టెంబర్ 27 : వృద్ధుల సంరక్షణపై ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్ అన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా జిల్లాలో నిర్వహిస్తున్న వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఓవర్ బ్రిడ్జి నుండి ముఖరం చౌరస్తా వరకు చేపట్టిన వాకథాన్ ర్యాలీని జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వరూపారాణితో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, వయోవృద్ధుల పోషణ సంరక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, వయోవృద్ధుల సంక్షేమ చట్టాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. అనంతరం అందరిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ రేష్మ, చందన, రెస్పాన్స్ ఆఫీసర్ ఎండీ ఫర్జానా బేగం, డిహెచ్ ఈ డబ్ల్యూ. సమన్వయకర్త సౌజన్య, పోషణ్ అభియాన్ బృంద ప్రతినిధులు, అంగన్వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయులు ఆచరించి చూపిన మార్గం ఆదర్శనీయం



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

మంచిర్యాల, సెప్టెంబర్ 27 : మహనీయులు ఆచరించి చూపిన సన్మార్గం అందరికీ ఆదర్శనీయమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలకు జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి వినోద్ కుమార్ లతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయుల చరిత్రను కాపాడుతూ వారి ఆశయాలను భావితరాలకు అందించాలని, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ తొలి, మలి దశ ఉద్యమాలకు స్ఫూర్తి ప్రదాత అని, మహనీయుల చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని భావితరాలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలువేరు సదానందం, నాయకులు గుండేటి యోగేశ్వర్, చిలగాని సుదర్శన్, గడ్డం సుధాకర్, బండి మల్లికార్జున్, దోమల రమేష్, టి.పి.సి.సి. జిల్లా అధ్యక్షుడు వేముల రమేష్, బి.సి. సంఘాల నాయకులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ధర్నా వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లించాలి



**టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం**

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురంలోని అందరికీ ప్రమాద భీమా కల్పించాలని మల్టీపర్పస్ విధానం తొలగించాలని అందరినీ పర్మినెంట్ చేయాలని కారాబార్లను సహాయ పంచాయతీ కార్యదర్శి గా నియమించాలని. పలు డిమాండ్లతో అభివృద్ధి అధికారి కార్యాలముందు ధర్నా చేశారు ఈ కార్యక్రమంలో దోనూరి నర్సిరెడ్డి డివిజన్ కార్యదర్శి చిలువేరు అంజయ్య మండల కార్యదర్శి ముత్యాల చంద్రకాంత్ గ్రామపంచాయతీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు. మరియు భాస్కర ఈశ్వర్, రమేష్ ,సురేష్,లక్ష్మమ్మ,, సుశీల, సైదులు,వీరస్వామి, గాలయ్య,నాగేష్, మారయ్య, ఉమారాణి,వంశీ,భాగ్యమ్మ, సుజాత ,పద్మ,మంగమ్మ, యాదయ్య,ప్రవీణ్,యాదమ్మ, గాలమ్మ,విజయ,తదితరులు పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
28-09-2024


## లయన్స్ క్లబ్ భవనం అటెండర్ కుటుంబానికి ఆర్థిక సాయం..




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ లయన్స్ క్లబ్ లో అటెండెర్గా పని చేసిన ఎంగలి గంగారాం కరోన సమయంలో కరోనసోకిపరమపాదించారు.ఆయన సేవలను గుర్తుంచుకొని, ఆయన భార్య సత్యవ్వ ఆర్థిక పరిస్థితులను అర్థం చేసుకొని వారికి క్లబ్ వారు 23వేయిల రూపాయల ఆర్థిక సహాయం శుక్రవారం అంద చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు దుద్దాల అంజిరెడ్డి ,సెక్రట్రీ కాచం శ్రీనివాస,కోశాధికారి బెజగం వెంకటరమణ టీచర్ ,లయన్స్ క్లబ్ పెద్దలు హన్మంత్ రావు ,అడ్వొకేట్ భూషణ్ రెడ్డి, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడ మల్టీ జనరేషన్ పార్కును సందర్శించిన చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డి




టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పురపాలక సంఘం పరిధిలోని కల్కి చెరువు వద్ద ఉన్న మల్టి జనరేషన్ పార్క్ ను శుక్రవారం రాత్రి సందర్శించి వసతులను స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులతో కలసి పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి. ఈ సందర్భంగా పార్క్ ను సందర్శించిన పర్యటకుల తో మాట్లాడుతూ సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పార్కు వచ్చే పర్యటకులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట స్థానిక నాయకులు డాక్టర్ దుద్దాల అంజిరెడ్డి, పిట్ల శ్రీధర్, కనకుట్ల రాజు ,కిరణ్, సింగీత విజయ్ కుమార్, తదితరులు, ఉన్నారు.

## జిపి కార్మికులకు దుస్తుల పంపిణి





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన బీజేపీ నాయకుడు కందగట్ల రామచందర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిపి కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమం కొనసాగుతూ ఉంది.ఈనెల 17న నరేంద్రమోదీ జన్మదినం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల జిపి కార్మికులకు బట్టల పంపిణీ కార్యక్రమం ప్రారం భించారు.ఈమేరకు శుక్రవారం అంబం, ఏఆర్పీక్యాంప్, జంలం, వడ్డేపల్లి, ధర్మారం,ఎమ్మెస్సీఫారం, జైతపూర్,బాపూనగర్, పోచారం, బ్రాహ్మణపల్లి, నెహ్రూనగర్, దుబ్బతండా,గ్రామాల్లో జిపి కార్మికులకు బట్టలను బీజేపీ నాయకుల సమక్షంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు కోలా ఇంద్రకరణ్,బిజెపి సీనియర్ నాయకుడు మల్లెపూల శ్రీనివాస్,ప్యాట గంగాధర్, చైతన్య, బీజేవైఎం మండల అధ్యక్షుడు వెంకటేష్, నర్సింలు, రాకేష్ గౌడ్, ఆంజనేయులు, ప్రేమ్ కుమార్, నితిన్, పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నామమాత్రంగా మండల సర్వసభ్య సమావేశం







### నిమిషాల్లోనే ముగిసిన సమావేశం

### ఖాళీగా దర్శనమిచ్చిన కుర్చీలు

టైమ్స్ ఆఫ్ వార్త -ఎడపల్లి

మండలంలోని ఆయా గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి మూడు నెలలకోసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగా కొనసాగింది. ప్రత్యేక అధికారులు ఈసమావేశంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై చర్చించేందుకు అవకాశమున్నా అయిందనిపించి చేతులు దులుపుకున్నారు.శుక్రవారం ఎడపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశానికి అధ్యక్షతన వహించాల్సిన మండల ప్రత్యేక అధికారి గైర్హాజరు కావడంతో ఎంపీడీఓ శంకర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 17మంది గ్రామస్థాయి ప్రత్యేక అధికారులకు గాను,14మంది సమావేశానికి హాజరుకాగా,పలువురు ప్రత్యేక అధికారులు పలుశాఖల మండల అధికారులుగా వ్యవహరిస్తున్నారు. ఈక్రమంలో పలుశాఖల అధికారులు సైతం గైర్హాజరయ్యారు. దీంతో సమావేశపు హాలు ఖాళీగా దర్శనమిచ్చింది.ఉదయం 11గంటలకు ప్రారంభం కావాల్సిన సమావేశం అధికారులు సమయపాలన పాటించకపోవడంతో 11గంటల40 నిమిషాల కు ప్రారంభంఅయింది. ముందుగా పలుశాఖల అధికారులు తమ ప్రగతి నివేదికలను చదివి వినిపించారు. హాజరైన గ్రామ ప్రత్యేక అధికారులు ఎవరూ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను సభ దృష్టికి తీసుకురాలేదు. దీంతో సమావేశం 40 నిమిషాల్లోనే ముగిసింది. సర్వసభ్య సమావేశంలో వర్షాకాలంలో రోడ్లన్నీ ధ్వంసం అయి దుస్థితికి చేరుకున్న నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను, సమస్యలను పరిష్కరించేందుకు రోడ్లు భవనాల శాఖ అధికారులు రావాల్సి ఉండగా సమస్యలపై ఎలాంటి అవగాహన లేని ఓగ్యాంగ్ మెన్ ను ఆశాఖా తరపున పంపించారు. ప్రజా ప్రతినిధుల పాలన కాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన షురూ అయింది దీంతో గ్రామస్థాయిలో ప్రత్యేక అధికారులను నియమించడమే కాకుండా మండలానికి ఓ ప్రత్యేక అధికారిని నియమించారు దీనికిగాను నిజామాబాద్ రూరల్ సహాయ వ్యవహార వ్యవసాయ శాఖ సంచాలకులు ప్రదీప్ కుమార్ ను ఎడపల్లి మండల ప్రత్యేక అధికారిగా నియమించారు. ఈ క్రమంలో మూడు నెలలకు ఒకసారి నిర్వహించే సర్వసభ్య సమావేశానికి అధ్యక్షతన వహించాల్సిన ఆఅధికారి మండల అధికారుల సమన్వయ లోపం, సరైన సమాచారం లేకపోవడంతో సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేకపోయినట్లు తెలిసింది. సమావేశానికి నాలుగైదు రోజుల ముందు సమయం నిర్ణయించాల్సింది పోయి హడావిడిగా ఒకరోజు ముందు సమావేశ తేదీని ఖరారు చేసి సమావేశాన్ని హడావుడిగా ఏర్పాటు చేశారు.ఎంపీడీఓ కార్యాలయం సిబ్బంది. అయితే ఈ విషయమై మండల ప్రత్యేక అధికారి ప్రదీప్ కుమార్ ను ఫోన్లో వివరణ కోరగా సమావేశం నిర్వహణపై తనకు ఒకరోజు ముందు సమాచారమిచ్చారని సమావేశానికి హాజరైనా, లేకున్నా సమావేశం తామే కొనసాగిస్తామని ఎంపీడీఓ చెప్పారని మండల ప్రత్యేకాధికారి తెలపడం కొసమెరుపు.

# మహిళల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం





### అర్హులైన పేదలకు త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు

### చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి/మందమర్రి

మహిళల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల మేలు కోసమే పని చేస్తుందని చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. జిల్లాలోని మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీలలో నిర్వహించిన కార్యక్రమంలో మహాలక్ష్మి పథకంలో అర్హులైన 10,729 మహిళకు గ్యాస్ రాయితీ ధృవపత్రాలను శుక్రవారం ఆయన పంపిణీ చేశారు. అదేవిధంగా క్యాతనపల్లి మున్సిపాలిటీలోని 1,12 వార్డులలో 14 లక్షల రూపాయలతో ఏర్పాటు చేయనున్న ఓపెన్ జిమ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు అమలు చేస్తుందో, చేయ్యోదో అనే అపోహలు ఉండేవని, వాటిని పట్టా పంచలు చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీలు అమలు చేస్తుందని తెలిపారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో 60 వేల కోట్ల రాష్ట్ర అప్పులను ఏడు లక్షల కోట్లకు పెంచిందని విమర్శించారు. తాను పెద్దపల్లి ఎంపీగా ఉన్నప్పుడు క్యాతన పల్లి రైల్వే గేట్ తో ప్రజలు ఇబ్బందులు తొలగించేందుకు ఆర్ఓబి వంతెనను మంజూరు చేయించానని, పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో ఆర్ఓబి పనులు పూర్తి చేయలేదని ఆరోపించారు. ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్లు సత్వరమే ఆర్ఓబి పనులు పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు పథకం విజయవంతంగా అమలు చేస్తుందని, ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల 300 కోట్ల రూపాయలు చెల్లిస్తుందని తెలిపారు. త్వరలోనే అందరికీ మహాలక్ష్మి పథకం అందుతుందని హామీ ఇచ్చారు. తాను ఎమ్మెల్యే గెలిచిన అనంతరం క్యాతన పల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి 6.80 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. గత ప్రభుత్వ హయాంలో రోడ్డు డ్రైనేజీలు ఏర్పాటు చేయకపోవడంతో మున్సిపాలిటీలోని వార్డులు అస్తవ్యస్తంగా మారాయన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన అనంతరం ఒక్కొక్కటిగా రోడ్డు, డ్రైనేజీలు నిర్మాణాలు చేపడుతున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఒక లక్ష రూపాయలను ఐదు దఫాలుగా రుణమాఫీ చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయలను ఒకేసారి రుణమాఫీ చేసిందన్నారు. ప్రతి నియోజకవర్గానికి మూడు వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇల్లును కేటాయిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్యాతనపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్, మందమర్రి మున్సిపల్ కమిషనర్ ఎన్ వెంకటేశ్వర్లు, మండల తహసిల్దార్ సతీష్, ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాన్కంపేట్ లో ఘనంగా కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి




టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ 109వ జయంతి వేడుకలను శుక్రవారం ఎడపల్లి మండలం జానకంపెట్ గ్రామంలో పద్మశాలి కుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈమేరకు లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా పద్మశాలి సంఘం సలహాదారు చిలుక నర్సయ్య మాట్లాడుతూ... ఆదిలాబాద్ జిల్లా వాంకిడి గ్రామంలోహో1915వ సంవత్సరంలో జన్మించిన కొండా లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్యోద్యమంలో, నిరంకుశ నిజాం వ్యతిరేక ఉద్యమంలోనూ చురుకుగా పాల్గొన్న ఆయన నేటి తరానికి ఆదర్శమని అన్నారు. 1952లో ఆసిఫాబాద్ నుండి ఎన్నికై హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ శాసనసభలకు ప్రాతినిధ్యం వహించారన్నారు. రాష్ట్ర చేనేత సహకార రంగానికి ఎంతగానో కృషిచేసిన మహోన్నత వ్యక్తి బాపూజీ అని కొనియాడారు.2000 సంవత్సరంలో మలి దశ ఉద్యమం ప్రారంభించిన కేసీఆర్‌ను ప్రోత్సహించడమే కాకుండా సెక్రటేరియట్ ఎదురుగా ఉన్న తన నివాస బంగ్లా జలదృశ్యంను టీఆర్ఎస్ ప్రధాన కార్యాలయానికి ఇచ్చేసి అద్దె ఇంట్లో నివాసమున్న గొప్పవ్యక్తి అని అన్నారు. ఆయన అనుసరించిన బాటను నేటి యువతరం స్ఫూర్తిగా తీసుకుని సన్మార్గంలో నడవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో చిలుక నారాయణ, వీరవత్ని రాజు, శాల పోతన్న, అశోక్, గంగాధర్, లింగం, గ్రామపెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

## బాధ్యతలు చేపట్టిన విద్యాశాఖ అధికారులకు ఘనంగా సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ ప్రైవేటు పాఠశాలల అసోసియేషన్ ఆధ్వర్యంలో బోధన్, సాలుర, మోస్రా మండలాల విద్యా శాఖ అధికారులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. విద్యాశాఖ అధికారులుగా బాధ్యతలు తీసుకున్న బోధన్ మండల పరిషత్ విద్యా శాఖ అధికారి నాగయ్య, సాలుర మండల విద్యా శాఖ అధికారి మంజూష,బోధన్ మండల విద్యాశాఖ అధికారిగా విధులు నిర్వహించి బదిలీ పై మోస్రా మండల విద్యాశాఖ అధికారిగా వెళుతున్న నాగనాథ్ లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ పాఠశాల,కళాశాలల అసోసియేషన్ అధ్యక్షులు ఎం.హరి కృష్ణ, ప్రధాన కార్యదర్శి రాజు, గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్, ఇందూర్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ కొడాలి కిషోర్ కుమార్, విజయసాయి ఉన్నత పాఠశాల మేనేజర్ ఐ ఆర్ చక్ర వర్తి, మాతృశ్రీ కరస్పాండెంట్ దిగంబర్, ప్రజ్ఞ పాఠశాల కరస్పాండెంట్ చౌడ రెడ్డి, ఉషోదయ డైరెక్టర్ సూర్య ప్రకాష్, విజయ సాయి జూనియర్ కళాశాల డైరెక్టర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## యువకుడు అదృశ్యం



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండలములో యువకుడు అదృశ్యమైన ఘటన వెలుగు చూసింది. మాక్లూర్ పోలీస్ స్టేషన్ పరిధి, చికిలి గ్రామానికి చెందిన దండ్ల వెంకటి అనే యువకుడు,ఈ నెల 23 నుండి కనిపించింటలేదని, బంధువుల ఇంటిలో ఆరాతీసిన ఎలాంటి ఆచూకీ లబించ లేదన్ని,దండ్ల వెంకటి తల్లి, దండ్ల సాయమ్మ మాక్లూర్ పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసింది. దీనితో మిస్సింగ్ కేసుగా నమోదు చేసుకొని,దర్యాప్తు చేస్తున్నామని మాక్లూర్ ఎస్ ఐ రాజా శేఖర్ తెలిపారు.

PRINTED, PUBLISHED & OWNED BY G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. APTEL/2007/22828 CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం, 28-09-2024



## బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు వల్లూరి వెంకట్ రెడ్డి మృతి




### పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ వివిధ పార్టీల నాయకులు

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

చిన్నగూడూరు మండల మాజీ ఎంపీపీ భర్త, జయారం గ్రామ మాజీ సర్పంచ్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు వల్లూరి వెంకటరెడ్డి హాస్పిటల్లో చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతిచెందారు. విషయం తెలుసుకున్న డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మనకోట మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయాల సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్, శుక్రవారం స్వగ్రామం జయ్యారం లోని వారి నివాసానికి చేరుకుని వల్లూరి వెంకట్ రెడ్డి భౌతికాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను ఓర్దార్చి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో మరిపెడ మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు, జెడ్పిటిసి శారద రవీందర్, మునిసిపల్ చైర్ పర్సన్ సింధూర రవికుమార్, గడ్డం వెంకన్న, అచ్యుత రావు, రావుల రంగారెడ్డి, గాడి పెల్లి సత్యనారాయణ, తాళ్లపల్లి శ్రీను, రఘు, రాంసింగ్, బంటు ఉపేందర్, భర్తాపురం కొమురెల్లి,జయ్యారం మాజీ సర్పంచ్ చెవుల రాధ ముత్తయ్య,ఎడ్ల శ్రీనివాస్ రెడ్డి,గండి వీరేంధర్ గౌడ్,రంగన్న,యాకుబ్ పాషా,బొమ్మకంటి వెంకట్ గౌడ్, సూదగాని నాగేష్, మురళి, శ్రీను, బాధావత్ సురేష్, కిషోర్ మరియు వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించారు.

## బొర్లం గ్రామపంచాయతీలో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు శుక్రవారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా ఆయనకు నివాళ్ళు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి, గ్రామనాయకులు, గ్రామ పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ మనుమాయ యువజన సంఘం కార్యవర్గ ప్రమాణస్వీకరణమహోత్సవంలో పాల్గొన్న కాసుల బాలరాజు

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



బాన్సువాడ విశ్వబ్రాహ్మణ మనుమయ యువజన సంఘ కార్యవర్గ ప్రమాణ స్వీకారా మహోత్సవానికి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుల వృత్తిపై ఆధారపడి జీవించే వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతుందని, గ్రామాలలో వడ్రంగి వృత్తిపైనే ఆధారపడి జీవించే వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే కత్తెర గంగాధర్ , కృష్ణారెడ్డి , బోడ బాస్కర్ నార్ల సూరి , ఎజాస్ , హకీమ్ , ముఖ్యనాయకులు, సంఘం సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త -మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చిన్న గూడూరు మండలం గుండం రాజుపల్లి శాఖ మహాసభ జక్కుల లింగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస్ మాట్లాడుతూ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని, ఇల్లు లేని పేదలకు ఇల్లు ఇస్తామని, జంధన్ ఖాతాలో మనిషికి 15 లక్షల రూపాయలు ఇస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి మాయమాటలు చెప్పినటువంటి ప్రభుత్వం ప్రజల్ని మభ్యపెడుతూ రాష్ట్రంలో గత తొమ్మిది నెలల కాలం నుంచి ప్రజా పాలన పేరు మీద ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా వృద్ధులకు 4వేల పెన్షన్ ఇస్తామని, దళితులకు ఇంటికి ఆరు లక్షలు, వెనకబడిన తరగతులకు ఐదు లక్షల చొప్పున ఇస్తామన్న ప్రభుత్వం తొమ్మిది నెలలైనా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైనటువంటి మహిళలకి 2500 చొప్పున ప్రతి మహిళకి ఇస్తామని, అదేవిధంగా ఉద్యోగ నోటిఫికేషన్ వేసి ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికి ఆచరణలో మాత్రం అమలు చేయలేదని వారు అన్నారు. రుణమాఫీ కూడా సగం మంది రైతులకు చేసి, మిగతా వారికి ఇవ్వకపోవడం ప్రభుత్వాలు ప్రజల్ని మభ్యపెడుతూ, సంక్షేమ పథకాల పేరుమీద ప్రజల్ని మోసం చేస్తున్నటువంటి ఈ తరుణములో ఎర్రజెండాయే ప్రజా సమస్యలకు పరిష్కారమని, పోరాటమే శరణ్యం, పోరాడితే సమస్యకు పరిష్కారం ఉంటుంది. కాబట్టి ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలకు సిద్ధంగా ఉండాలని వారు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అలువాల వీరయ్య మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీల కు 210 దినాలు ఇవ్వాలని, రోజుకు 400 రూపాయలు రోజువారి వేతనం చెల్లించాలని, అదేవిధంగా నిత్యవసరస్తులు ధరలు తగ్గించాలని, రేషన్ షాపులలో స 16 రకాల సరుకులు అందించాలని వారి సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గునిగంటి మోహన్, శాఖా కార్యదర్శి కందుకూరు సుధాకర్ ,చెక్కుల లింగయ్య ,బొల్లు వీరన్న, తిరపతయ్య, మల్లయ్య, వెంకటయ్య, వెంకన్న ,రాములు, వీరన్న ,బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను జయప్రదం చేయండి

### జిల్లా ప్రధానన్యాయమూర్తి రవీంద్రశర్మ

టైమ్స్ ఆఫ్ వార్త-మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాలను అనుసరించి మన మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఈనెల 28వ తేదీన శనివారం రోజున జాతీయ లోక్ ఆదాలతును మహబూబాబాద్ జిల్లా కోర్టులో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు చైర్మన్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ, బి. రవీంద్రశర్మ తెలిపారు. శుక్రవారం జిల్లా కోర్టుల ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కక్షిదారులు తమతమ కేసులను రాజీ కుదుర్చుకోవాల్సింది గా విజ్ఞప్తి చేశారు ఈ జాతీయ లోక్ ఆదాలతులో రాజీ పడదగు క్రిమినల్, సివిల్, భూతగాదా, మోటార్ వెహికల్ యాక్సిడెంట్, వివాహ కుటుంబ తగాదా కేసులు, బ్యాంకు, చెక్ బౌన్స్, ఎలక్ట్రిసిటీ, చిట్ ఫండ్స్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఇన్సూరెన్స్, ఎక్సైజ్, విద్యుత్ చోరీ, ట్రాఫిక్, ఈ చలాన్ కేసులు, ఇతర రాజీ పడదగు అన్ని కేసులను ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ఈ జాతీయ లోక్ అదాలథ్ లోరాజీ పడదగు కక్షిదారులు తమ తమ కేసుల వివరాలను సంబంధిత కోర్టులలో తెలియపరచి రాజీ కుదుర్చుకొని ప్రశాంతమైన జీవితాన్ని పొందాలని, కోర్టుల చుట్టూ తిరిగి ఎంతో విలువైన తమ సమయాన్ని మరియు డబ్బును కోల్పోకుండా చక్కని జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. రాజీపడదగు కక్షిదారులు తమ న్యాయవాదులతో నేరుగా కోర్టులో హాజరై తమ కేసులను పరిష్కరించుకొని జాతీయలోక్ అదాలత్ విజయవంతం చేయుటకు గాను ఇప్పటికే పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, ఇన్సూరెన్స్ అధికారులు, న్యాయవాదులతోనూ, వేరువేరుగా సమావేశాలు నిర్వహించి అధిక కేసుల పరిష్కార దిశగా చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు జిల్లా వ్యాప్తంగా గుర్తించబడిన కేసులలో మొత్తం పెండింగ్ కేసులను పరిష్కరించుటకు సిద్ధంగా ఉన్నామని తెలియజేసారు. ఇందులకు గాను మొత్తము నాలుగు లోక్ అదాలత్ బెంచీలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు జరిగిన జాతీయలోక్ అదాలత్లను విజయవంతం చేయుటకు తోడ్పడిన పోలీస్ అధికారులు, న్యాయవాదులు ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా పాత్ర అని అనిర్వచనీయమని కొనియాడారు. లోక్ అదాలథ్ ను వినియోగించుకునే విషయమై ఎటువంటి సలహాలు సందేహాలకు లేదా ఏదేని న్యాయ సహాయం కొరకైనను న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించి ఉచిత న్యాయ సలహాలు, సూచనలు పొందవలసిందిగా కోరడం జరిగింది.

## చిన్న రాంపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పరీక్ష ప్యాడులు, పెన్నుల పంపిణీ




టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

ఎన్ఆర్ఐ కుర్మ మారుతి సహకారంతో వారి సోదరుడు గ్రామ యూత్ ప్రెసిడెంట్ కుర్మ గణేష్, పిఎసిఎస్ దేశాయిపేట్ సొసైటీ డైరెక్టర్ పరిగె మోహన్ రెడ్డి,మాజీ సర్పంచ్ అంజయ్య, సంగెం పరమేష్ వీరి యొక్క ఆధ్వర్యంలో చిన్న రాంపూర్ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడులు , పెన్నులు ఉచితంగా వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరప్ప , ప్రాథమికపాఠశాలప్రధానోపధ్యాయులునక్కప్రవీణ్, ఉపాధ్యాయులు వెంకట రమణ, శ్రీనివాస్, నరసింహ రాజు, బాల్ సింగ్, ఉపాధ్యాయినులు మంజుల, గంగామని , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు , ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు మా ద్వారా సహాయ సహకారాలు అందించడం చాలా చాలా తృప్తినిచ్చిందని , భవిష్యత్తులో ఇలాంటి ఇంకా మంచి కార్యక్రమాలు చేస్తానని, ఆ భగవంతుడు ఇలాంటి మంచి కార్యక్రమాలను చేయడానికి శక్తినివ్వాలని కోరుకుంటున్నానని యూత్ ప్రెసిడెంట్ గణేష్ తెలిపారు.

## అధికారికంగా కాకా వర్ధంతి, జయంతి



### హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ నేతలు

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

రాష్ట్ర ప్రభుత్వం దివంగత నేత గడ్డం వెంకటస్వామి(కాకా) జయంతి, వర్ధంతి లను అధికారికంగా ప్రకటించడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్, నాయకుడు సోత్కు సుదర్శన్ లు తెలిపారు. శుక్రవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకట్ స్వామి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకట్ స్వామి ల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కాకా వెంకటస్వామి సేవలను గుర్తించిన మొట్టమొదటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని కొనియాడారు. 70 సంవత్సరాల రాజకీయ జీవితంలో దేశవ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో కాకా వెంకటస్వామి ఆశీస్సులతో అనేకమంది ఎమ్మెల్యేలుగా, ఎంపీలుగా గెలుపొందారని తెలిపారు. కాకా వెంకటస్వామి కుటుంబ సభ్యులు వారి బాటలోని నడుస్తూ, ప్రజల కోసం అనుక్షణం, అహర్నిశలు పాటుపడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మంద తిరుమల్ రెడ్డి, నేరువట్ల శ్రీనివాస్, గడ్డం రజిని, కడారి జీవన్ కుమార్, ఎండి ఆఫీస్, కనకం రాజు, జమాల్పూర్ నర్సోజి, బూడిద శంకర్, సునీల్ కుమార్, కదలి శ్రీనివాసరావు, ఎర్ర రాజు, బుర్ర ఆంజనేయులు గౌడ్, మంకు రమేష్, రాయబారపు కిరణ్, అందుగుల లక్ష్మణ్, రాజేష్, సామ్యూల్, అంజి, మణిదీప్, ఐలయ్య లు పాల్గొన్నారు.

## బోర్లం గ్రామంలో ఘనంగా గ్రామదేవతల పండుగ

### పాల్గొన్న పెద్దపట్లోళ్లదేవేందర్ రెడ్డి. (మలిదశ ఉద్యమ ఫోరం డివిజన్చీఫ్అడ్వైజర్ ,బాన్సువాడ)

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామ ంలో ఘనంగా శుక్రవారం గ్రామ దేవతల పండగను నిర్వహించడం జరిగింది గ్రా మ ప్రజలందరూ భాజ భజంత్రీల మధ్య అంగంగ వైభవంగా జరిగింది. గ్రామం లోని ఆడప డుచులు పెద్ద ఎత్తున బోనాలు తీయడం జరిగిం ది,వివిధ కుల సంఘాల పెద్ద మనుషులు, వివిధ యువజన సంఘాలసభ్యులు ,గ్రామప్రజా ప్రతినిధులు, గ్రామ పురప్రముఖులు వివిధ రాజ కీయ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా పండాలని గ్రామం ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని గ్రామ దేవతలకు వేడుకుని మొక్కలు చెల్లించుకోవడం జరిగింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
శనివారం,
28-09-2024
9

## "డబుల్" హక్కు పత్రాలు ఇవ్వండి



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

డబుల్ బెడ్ రూమ్ రుణం ఇళ్ల హక్కు పాత్ర లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మల్లాపూర్, బైరాపూర్, గ్రామాలకు చెందిన 200 మంది లబ్ధిదారులు రెవెన్యూ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన తెలిపారు. మాజీ జెడ్పిటిసి స్వరూప శ్రీనివాస్ ఆధ్వర్యంలో తాసిల్ కార్యాలయానికి తరలివచ్చిన లబ్ధిదారులు అక్కడే బయట ఇంచి నినాదాలు చేశారు. 8 ఏళ్లుగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉంటున్న తమకు హక్కు పాత్ర ఇవ్వడం లేదని, భవిష్యత్తులో తమకు ఏమైనా ఇబ్బందులు రావచ్చని లబ్ధిదారులు ఆందోళన వ్యక్తం చేశారు. తమకు డబుల్ ఇల్లు పంపిణీ చేసిన పోచారం శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని, ఆయనే తమకు హక్కు పత్రాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కాన్ని కృషి చేస్తానని తాసిల్దార్ లతా అన్నారు. ఈ కార్యక్రమంలో డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

## సారంగపల్లిలో పొలం బాట




టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

మండలంలోని సారంగపల్లి గ్రామం లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలం బాట కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులకు విద్యుత్ మోటార్స్, కెపాసిటర్ల పై అవగాహన కల్పించారు.ప్రతి ఒక్క రైతు తమ విద్యుత్ మోటార్ల వద్ద కెపాసిటర్స్ బిగించుకోవాలని సూచించారు..ఈ కార్యక్రమంలో ఏడీఈ రాజశేఖర్ ,ఏఈ జయకృష్ణ ,లైన్ ఇన్స్పెక్టర్ చంద్రమౌళి,లైన్ మెన్లు శంకర్ ,రవీందర్ , సతీష్ ,మాజీ సర్పంచ్ ఫిరోజ్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జెండా అజెండా పేద ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసం

**మార్కెట్ చైర్మన్ పుష్ప రెడ్డి, కమిటీ డైరెక్టర్లను అభినందించిన బండి రమేష్**

**పాల్గొన్న బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కాంగ్రెస్ పార్టీ జెండా అజెండా పేద ప్రజల కోసం రాష్ట్ర అభివృద్ధి కోసమే తప్ప ఏ ఒక్క నాయకుడి ప్రయోజనాల కోసం కాదని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు హైడ్రా మీద నానాజీ చేసే నాయకులు తమ హయాంలోనే కుంటలు నాళాలు కబ్జా కు గురయ్యాయని మర్చిపోయి పేద ప్రజల పేరుతో వారిని రెచ్చగొట్టి పేద వారి చాటున దాక్కుంటున్నారని, రమేష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు భవిష్యత్ తరాలకు సాగునీరు ఉండాలంటే తప్పనిసరిగా చెరువుల సంరక్షణ తప్పనిసరి అని ఆయన గుర్తు చేశారు కూకట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన పుష్పారెడ్డిని శుక్రవారం బండి రమేష్ సమక్షంలో అధికారి సత్యనారాయణచే భరత్ నగర్ కూరగాయల మార్కెట్లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి సంపద సృష్టించడం, పేద ప్రజలకు పంచడం, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడం కోసం ప్రతిరోజు 18 గంటల పాటు శ్రమిస్తున్నారన్నారు . కాంగ్రెస్ పార్టీ కోసం కష్టించి పనిచేసే ప్రతి ఒక్కరికి పదవులు లభిస్తాయని ఎవరూ నిరుత్సాహానికి గురికా వద్దన్నారు నియోజకవర్గ పరిధిలోని సమస్యలను తన దృష్టికి తీసుకురావచ్చని తాను 24 గంటలు అందుబాటులో ఉంటారని ఆయన పేర్కొన్నారు. మార్కెట్ చైర్మన్ పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజ్, కమిటీ డైరెక్టర్లను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళ నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## గృహ నిర్మాణం,పట్టణ వ్యవహారాల స్థాయి సంఘం (స్టాండింగ్ కమిటీ) సభ్యులుగా ఎంపీ చామల నియామకం..

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



రాజ్య సభ నుండి 10 మంది ఎంపీలు, లోక్ సభ నుండి 21 మంది ఎంపిలతో కూడిన స్టాండిం గ్ కమిటీని గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కమిటీలో ఆంధ్రప్రదేశ్ లోని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి చైర్మన్ గా వ్యవహరిస్తారు. తెలంగాణ రాష్ట్రం నుండి భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి కమిటీ సభ్యులుగా ఉంటారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం అమలు,గృహ నిర్మాణం, పట్టణ వ్యవహారాల కేంద్ర మంత్రిత్వ శాఖ పని తీరు, పరిశీలన వ్యవహారాలకు ప్రతినిధిగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపికయ్యారు.

# కోటి గృహాలలో కోటి శ్రీ చక్రాల స్థాపన

**విశ్వంలోనే మొదటిసారి1008 పంచలోహా శ్రీ చక్రాలు..**

**శ్రీ చక్రాల ఏకకాలంలో ప్రతిష్టాపనం మానవాళికే శుభం**

**కొలిచే భక్తులకు కొంగుబంగారం దేవత లోకం రమణానంద మహర్షి ఆశ్రమం**

**ఈనెల 13న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం**

**పాల్గొననున్న రాష్ట్ర మంత్రులు భువనగిరి ఎంపీ, భువనగిరి ఆలేరు ఎమ్మెల్యేలు**



టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



కలియుగ శివ పూర్ణావతారుడైన సాయిబాబా అనుగ్రహవర్షం ఏ విధంగా భక్తులలో కలుగుతుందో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నందనం గ్రామ శివారులో శ్రీ శ్రీ శ్రీ చతుర్వేద జ్ఞాన బ్రహ్మ సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా ఏకైక సహస్ర శివలింగ క్షేత్రాన్ని నెలకొల్పిన ఆశ్రమంలో భక్తులు అనుభూతిని పొందవచ్చునని శ్రీ రమణానంద మహర్షి తెలిపారు. శుక్రవారం ఆయన క్షేత్రంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశం లో పాల్గొని మాట్లాడారు. హైదరాబాద్ మహానగరానికి కూత పెట్టుదూరంలో యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నందనం గ్రామ శివారులో 2015లో శివశక్తి శిరిడి సాయిబాబా అనుగ్రహంతో 180 ఎకరాల సువిశాల భూముల్లో దైవసంకల్పంతో పీఠాన్ని స్థాపించడం జరిగిందని రమణానంద మహర్షి వివరించారు. ఈ బృహత్తర ఆశ్రమానికి వివిధ ప్రాంతాల నుండి భక్తులు తండోపతండలుగా రావడంతో దినదిన అభివృద్ధి చెంది మహా క్షేత్రంగా రూపాంతరం చెందినదని శ్రీశ్రీశ్రీ రమణానంద మహర్షి వివరించారు. ఈ యుగంలో ఒకే చోట శివలింగాలు, దేవత విగ్రహామూర్తులు, ఋషుల శివలింగాలు ఒకే చోట కొలువై ఉన్నందున భక్తులకు దర్శనం ప్రసాదించే దివ్యధామంగా క్షేత్రాన్ని అభివృద్ధి పరిచామని మహర్షి తెలిపారు. ద్వాపర యుగంలో శ్రీకృష్ణ భగవానుడు గొప్ప శివ భక్తుడని అన్నారు. బృందావనంలోని గోపేశ్వరాలయంలో శివునికి శ్రీకృష్ణుడు పూజ చేసే వారన రమానంద మహర్షి గుర్తు చేశారు. సహస్ర శివలింగ మహా క్షేత్రంలో 158 రివిష్టాకర దేవతామూర్తులు రమనేశ్వరంలో కొలువై ఉన్నాయని అన్నారు. గత కొన్ని సంవత్సరాల కాలంలో 1800 శివలింగాలను, 250 దేవత విగ్రహాలను ప్రతిష్టించామని రమణానంద మహర్షి అన్నారు.12 అంగుళాల 1008 పంచలోహాలతో తయారుచేసిన శ్రీ చక్రాలను తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చేతుల మీదుగా వచ్చే నెల13న ప్రతిష్టాపన కార్యక్రమం చేపట్టడం జరుగుతుందని తెలిపారు, అంతేగాక ఈ శ్రీచక్రాల ప్రతిష్టాపన కార్యక్రమంతో పాటు 9 అడుగుల పంచలోహ శ్రీ చక్రాలను కూడా ప్రకసించనున్నామన్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమం మానవాళికే కాకుండా యావత్ ప్రపంచానికి శుభం కలిగే విధంగా ఉండేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, శ్రీ చక్ర విశ్వశక్తిని ప్రసాదించే మహా కార్యక్రమమని శ్రీ శ్రీ శ్రీ రమణానంద మహర్షి వివరించారు. మానవుడు ఆత్మదర్శనం పొంది ధ్యానంతో సిద్ధిత్వం సాధిస్తే భగవంతుడు తన శక్తులను మానవుడికి ప్రసాదిస్తాడని అందుకు నిదర్శనం విశ్వామిత్ర మహర్షి సృష్టించిన ప్రతిసృష్టి సృష్టించి త్రిశంకు స్వర్గాన్ని స్థాపించాడని ఆయన గుర్తు చేశారు. చతుర్వేద జ్ఞాన బ్రహ్మ సిద్ధగురు శ్రీ శ్రీ శ్రీ రమణానంద మహర్షి స్థాపించిన క్షేత్రంలో భక్తులు ధ్యానం చేయడంతో ఒక అనుభూతిని పొందగలుగుతారని ఆయన వివరించారు. శ్రీ చక్ర ప్రతిష్టాపన కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు దేవాదాయ శాఖ,అటవీ శాఖ,పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ, రోడ్ల భవనాల శాఖ, సినిమా ఆటోగ్రాఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, స్త్రీ మరియు శిశు సంక్షేమం గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ అలియాస్ సీతక్క, ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తో పాటు ఇతర ఆధ్యాత్మిక వేత్తలు, ఇతర మఠాధిశులు పాల్గొననున్నారని ఆయన వివరించారు.

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..

**ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం హర్షనీయం...**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ ఇంద్రా నగర్ లో కంఫర్ట్ మినిస్ట్రీస్ ఆధ్వర్యం లో ఉచిత వైద్య రక్త పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు హాజరై,ఈ మెగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఎంతోమంది పేద ప్రజల కు ఉపయోగపడతాయన్నారు. ప్రజలు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కోరారు.ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సీనియర్ రిపోర్టర్ జయ కుమార్ గుప్తా జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలియ జేసిన సీనియర్ పాత్రికేయులు, కుటుంబ సభ్యులు...**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్ పల్లి జోన్ మన తెలంగాణ సీనియర్ రిపోర్టర్ ఎల్లంకొండ జయ కుమార్ గుప్తా పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. జయ కుమార్ గుప్తా జన్మదినం పురస్కరించుకుని పలువురు ప్రముఖులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శుక్రవారం సహచర పాత్రికేయుల బృందం జయ కుమార్ గుప్తా ను ఆహ్వానించి ఆయన చేత కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి సీనియర్ పాత్రికేయులు నర్సింహా, శ్రీరామ్, శ్యామ్ సుందర్, సహచర పాత్రికేయులు పాల్గొని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జయ కుమార్ మాట్లాడుతూ తన జన్మదినాన్ని మిత్రులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉందని ఉదయం నుండి వివిధ మాధ్యమాల ద్వారా శుభాకాంక్షలు తెలియజేస్తున్న మిత్రులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

## కబ్జాదారుల నుండి నవజీవన్ నగర్ పార్క్ స్థలాన్ని రక్షించాలి

**సీపీఎం పార్టీ బాలానగర్ మండల కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ మండల రెవెన్యూ పరిధిలో నవజీవన్ నగర్ లో దాదాపు రూ.7 కోట్ల విలువ గల జీహెచ్ఎంసీ పార్కును కాజేసేందుకు కొంతమంది కుట్ర చేస్తున్నారని, సీపీఎం పార్టీ బాలానగర్ మండల కమిటీ ఆరోపించింది. డివిజన్ పరిధిలోని బాలానగర్ మండల రెవెన్యూ పరిధిలోని 69వ సర్వేనెంబర్ ప్రకారం 11 గుంటల ప్రభుత్వ భూమిలో గతంలో ఈ పార్కును ఏర్పాటు చేశారు. అధికారులు ఇక్కడ సుమారు 1000 కి పైగా కుటుంబాలు నివసిస్తూ ఉండడంతో వారికి ఉపయోగపడే విధంగా, ఈ పార్కును జిహెచ్ఎంసి అధికారులు రూపొందించారు. ఈ పార్క్ నీ కాపాడుకోవాల్సిన బాధ్యత అందరి పై ఉన్నది అని అన్నారు. అదే విధంగా ఈ పార్క్ లో మౌలిక సదుపాయాలు మొక్కలు, గార్డెన్ లను పెంచాలని అన్నారు . ప్రభుత్వ భూములను కాపాడుకోవాలని ప్రజలకు ఉపయోగపడే విధంగా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ బాలానగర్ శాఖ కార్యదర్శి పి. శంకర్ సభ్యులు జి. జగన్, జి. సుగుణ లు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి వేడుకలు..

**నివాళులు అర్పించిన కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు..**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



శేర్లింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మ బండ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం దగ్గర స్వాతంత్ర సమరయోధుడు రాజకీయవేత్త తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు అనన్య దేశభక్తుడు కొండా లక్ష్మణ్ బాపూజీ 109 వ జయంతి సందర్భంగా స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి కొండా లక్ష్మణ్ బాపూజీ కి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించిన 122 డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు,కార్పొరేటర్ మాట్లాడుతూ కొండా లక్ష్మణ్ బాపూజీ బడుగు బలహీన వాళ్ల కోసం తన జీవితాంతం పోరాటం చేశాడని గుర్తు చేశారు. అలాగే తెలంగాణ కోసం తను ఎనలేని పోరాటం చేశారని, పదవా, ప్రాంతమా అని ఎంచుకోవలసి వచ్చినప్పుడు తెలంగాణ వైపే నిలుచని తన పదవిని సైతం వదులుకున్నారని తెలంగాణ ఉద్యమానికి తన జీవితం త్యాగం చేసిన త్యాగశీలి అని కొనియాడారు. భావితరాలు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ,ఎర్రబెల్లి సతీష్ రావు, నిమ్మల సంతోష్ రావు, జగదీష్ గౌడ్, ,వేముల ఆంజనేయులు, పర్వతాల సతీష్ కుమార్, కొండలరావు, ప్రవీణ్, విక్రమ్,రమేష్ రావు, రమణారెడ్డి, రవీందర్ రావు, సాయి, బాబు, వెంకట్ రెడ్డి, శ్రీనివాస్, జగన్, హరీష్, రవి, రాము, ఎల్లేష్, రవి, మాధవి రెడ్డి, లక్ష్మీకాంతమ్మ తదితరులు పాల్గొన్నారు..

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066

TIMES OF VARTHA (28-09-2024)MADD_times of varha main (13-2).qxd 9/28/2024 6:07 AM Page 10



## కేజీబీవీ వర్కర్ల కనీస వేతనాలను పెంచాలి

**ఐఎఫ్టియు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు**

**30న చలో హైదరాబాదును జయప్రదం చేయండి**

టైమ్స్ ఆఫ్ వార్త - జాజిరెడ్డిగూడెం



తెలంగాణ రాష్ట్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్ల కనీస వేతనాలను 26 వేల రూపాయలకు పెంచాలని ఐఎఫ్ టి యు జిల్లా సహాయ కార్యదర్శి దేశోజు మధు అన్నారు. జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లిలో ఈనెల 30న హైదరాబాద్ లో ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నా, ర్యాలీలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కరపత్రంను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దేసొజు మధు పాల్గొని మాట్లాడుతూ...దేశంలో,రాష్ట్రంలో ప్రభుత్వాలు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ వ్యవస్థను పెంచి పోషిస్తూ అతి తక్కువ వేతనాలను చెల్లిస్తూ కనీస వేతనాలను అమలు చేయకుండా పని చేయుచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చింది.అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తుంద న్నారు. కేజీబీవిలు స్థాపించినప్పటి నుండి మహిళా కార్మికులు పనిచేస్తున్న ఉద్యోగ భద్రత లేదని అన్నారు. మహిళల భద్రత, పరిరక్షణ, అభివృద్ధి గురించి గొప్పలు చెబుతున్న ప్రభుత్వాలు వారి కనీస వేతనాలను ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు.60 సంవత్సరాలు నిండిన వారిని రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా ఇష్టారాజ్యంగా తొలగిస్తున్నారని తక్షణమే గ్రాట్యుటీ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని అన్నారు. కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా కమిటీ సభ్యురాలు ఎల్లమ్మ, మానస,సంధ్య,పద్మ,స్వప్న,స్వర్ణ, మమతా,జ్యోతి,సునిత, తదితరులు పాల్గొన్నారు.

## ఎఫ్ ఎల్ ఎన్ సర్వేను పరిశీలించిన డైట్ ప్రిన్సిపాల్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని ఆళ్లపాడు, చిరునోములప్రాథమిక పాఠశాలలో శుక్రవారం మూడవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ఎఫ్ఎల్ఎన్ సర్వేను డైట్ ప్రిన్సిపాల్ సత్యనారాయణ పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించేందుకు బీఈడీ చాత్రోపాధ్యాయులచే ఒక్కొక్క విద్యార్థిని ప్రత్యేక యాప్ ద్వారా పరీక్షిస్తున్నారు. ఎంపిక చేసి వాటిల్లో మూడవ తరగతి చదువుతున్న విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించి తగు నివేదికను రాష్ట్రానికి పంపిస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రాజు, ఎంఈఓ దామాల పుల్లయ్య ఉన్నారు.

## హైడ్రా పట్ల ప్రజలు భయాందోళనకు గురి కావొద్దు

**జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్**

టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)



తెలంగాణలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని ప్రజల ఇబ్బందులు తొలగిస్తుంది తప్ప కొత్త ఇబ్బందులు తీసుకురాదని హైడ్రా పట్ల ప్రజలు ధైర్యంగా ఉండాలని వదంతులు నమ్మవద్దని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ గారు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్టిఎల్, బఫర్ జోన్లలో ఉన్న భూములను కాపాడి చెరువు విస్తీర్ణాన్ని పెంచేందుకు తీసుకువచ్చిన హైడ్రా బడా బాబులు, అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తుంద న్నారు. హైదరాబాద్ తో పాటు ఇతర ప్రాంతాల్లో కూల్చి వేసిన భవనాలు అక్రమ కట్టడాలు అన్ని ఎఫ్టిఎల్, బఫర్ జోన్ల పరిధిలో ఉన్నవే అన్నారు. చెరువు భూములను ఆక్రమించుకొని నివాసాలు ఏర్పాటు చేసుకున్న అక్రమార్కులు భయపడాలి తప్ప సామాన్య ప్రజలకు హైడ్రా ఏలాంటి హాని తలపెట్టదన్నారు. కొందరు అక్రమార్కులు ప్రజలతో చేరి లేని పోనివి చెప్పి వారిని ఆందోళనకు గురి చేస్తున్నారని ప్రజలు వదంతులు నమ్మవద్దన్నారు. పేద మధ్యతరగతి ప్రజలు అప్పులు చేసి బ్యాంకు రుణాలు తీసుకొని ప్లాట్లు కొనుగోలు చేసి కట్టుకున్న విషయం ప్రభుత్వానికి తెలుసని ప్రభుత్వం వారిని రోడ్డున పడేసే ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లో చేయదని అన్నారు.

# నిజామాబాద్ నగరంలో సినీ తారల సందడి

**ఇందూరు గడ్డపై టాలీవుడ్ హీరో రామ్ పోతినేని, హీరోయిన్ పాయల్ రాజ్ పుత్**

**నమ్మకానికి అమ్మ వంటిది సిఎంఆర్ షాపింగ్ మాల్ అంటూ ప్రశంసలు**

**ముఖ్య అతిథులుగా హాజరైన ఎంపీ అరవింద్, ఎమ్మెల్యే ధన్పాల్, మేయర్ నీతూ కిరణ్**

**నిజామాబాదులో సీఎంఆర్ షాపింగ్ మాల్ గ్రాండ్ ఓపెనింగ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ










నిజామాబాద్ జిల్లా కేంద్రంలో సినీ నటుల సందడి హైలెట్ గా నిలిచింది. నగరంలో నూతనంగా స్థాపించిన సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి టాలీవుడ్ సినీ హీరో రామ్ పోతినేని, హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ ఇందూరు లో సందడి చేశారు. సీఎంఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యం మావూరి వెంకట రమణ సారథ్యంలో తన వ్యాపార సామ్రాజ్య విస్తరణలో భాగంగా 35వ బ్రాంచిని నిజామాబాద్‌లో ప్రారంభించింది. అట్ట హాసంగా జరిగిన షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి యాజమాన్యం ఘనంగా ఏర్పాట్లు చేసింది. కొద్ది రోజుల ముందు నుంచే జిల్లా వ్యాప్తంగా తన సిబ్బందితో షాపింగ్ మాల్ ప్రారంభోత్సవంపై గ్రామీణ ప్రాంతంలో, పట్టణ ప్రాంతాల్లో ముమ్మర ప్రచారం నిర్వహించింది. ఈనెల 27న శుక్రవారం సీఎంఆర్ షాపింగ్ మాల్ ఓపెనింగ్ ఉందన్న సమాచారం అందరి నోట అదే మాటగా ప్రచారం నిర్వహించడంలో యాజమాన్యం కృషి ఫలించింది. ఫలితంగా ఉదయం నుంచే జిల్లా నలుమూలల నుంచి సినీ హీరో రామ్ పోతినేని అభిమానులు, నటి పాయల్ రాజ్ పుత్ అభిమానులు పెద్దయెత్తున నిజామాబాద్ నగరానికి తరలి వచ్చారు. అయితే ఇందూరు నగరంలో టాలీవుడ్ స్టార్స్ అడుగిడుతున్న శుభ సందర్భంగా అభిమానులు వారి కోసం ఓపిగ్గా ఎదురు చూశారు. హీరో రామ్ పోతినేని, హీరోయిన్ పాయల్ రాజ్ పుత్ లు అభిమానులను పలకరించి ఉర్రూతలూగించారు. అరుపులు, కేరింతలతో అభిమానులు నిజామాబాద్ లో పాయల్ రాజ్ పుత్, రామ్ పోతినేని సందడి, పాయల్ లకు స్వాగతం పలికారు. తమ అభిమాన నటీనటులను దగ్గరగా చూసేందుకు, వారితో కరచాలనం చేసేందుకు, సెల్ఫీలు దిగేందుకు జనం ఎగబడ్డారు. అనంతరం రామ్ పోతినేని, పాయల్ రాజ్ పుత్ షాపింగ్ మాల్ లోని అన్ని విభాగాలను సందర్శించారు. నిజామాబాద్ వంటి అభివృద్ధి చెందిన నగరంలో ఇలాంటి షాపింగ్ మాల్ నగరవాసులకే కాదు, జిల్లా నలుమూలల ఉన్న గ్రామీణ ప్రాంత ప్రజలకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుంద న్నారు. సీఎంఆర్ షాపింగ్ నమ్మకానికి అమ్మ వంటిదని, ఇక్కడ అన్ని రకాల నాణ్యమైన, మన్నికైన వస్త్రాలు సరసమైన ధరల్లో లభిస్తాయని పాయల్ రాజ్ పుత్, రామ్ పోతినేనిలు అన్నారు. అంతకు ముందు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్త, నగర్ మేయర్ నీతూ కిరణ్ సైతం షాపింగ్ మాల్ ప్రారంభోత్సవానికి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. వివిధ విభాగాలను వారు ప్రారంభించారు.

## జి జి కళాశాల ఫిజికల్ డైరెక్టర్ బాలమణికి ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్

**తండ్రి బాలయ్య సిఆర్పిఎఫ్ జవాన్ ప్రేరణ వల్లే లక్ష్యసాధన**

**క్రీడారంగంలో, ఎన్సిసిలో విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తూ...**

**మంత్రి, ఉన్నత విద్యావంతుల చేతుల మీదుగా ప్రశంసలు**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని స్థానిక గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ గా విధులు నిర్వర్తిస్తున్న బి. బాలమణి ఫిజికల్ ఎడ్యుకేషన్ లో డాక్టరేట్ సాధించారు.ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఆచార్య బి. సునీల్ కుమార్ పర్యవేక్షణ లో "ఎఫెక్ట్ ఆఫ్ సెలెక్టెడ్ ట్రైనింగ్ మెథడ్స్ ఆన్ మోటార్ ఫిట్నెస్ డెవలప్మెంట్ ఎమాంగ్ కాలేజ్ లెవెల్ వాలీబాల్ ప్లేయర్స్ ఇన్ నార్త్ తెలంగాణ రీజియన్ ఇన్ రిలేషన్ టు దేర్" పెర్ఫార్మెన్స్ అనే అంశం పై 2018లో నమోదు చేసుకుని 2024 సెప్టెంబర్ 13న డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. బి. బాలయ్య, శాంతమ్మల నాల్గవ సంతానంగా డాక్టర్ బి. బాలమణి హైదరాబాద్ లోనే పుట్టి పెరిగారు. ఆమెతండ్రి వృత్తి రీత్యా సిఆర్పిఎఫ్ జవాన్ కావడం వల్ల ఆ క్రమశిక్షణ, పట్టుదల ఆమెను ఉన్నత చదువుల వైపు నడిపించాయి. ఆ ప్రేరణ వల్లే డాక్టర్ బి. బాలమణి వృత్తిరీత్యా ఫిజికల్ డైరెక్టర్ గా 25 సంవత్స రాలుగా కొనసాగుతూనే ఎన్సిసి ఏఎన్ఓ అధికారిణిగా కెప్టెన్ ర్యాంక్ హోదాను పొందారు. ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులను క్రీడారంగంలోనూ, ఎన్సిసి విభాగంలోనూ రాష్ట్ర, జాతీయస్థాయి లో ప్రాతినిధ్యం వహించిన విద్యార్థులను వివిధ పోటీలలో స్వర్ణ, రజత, కాంస్య పతకాలను సాధించేలా శిక్షణనిచ్చిన ఘనత బాలమణికే దక్కుతుంది. ఉన్నతమైన డిగ్రీ డాక్టరేట్ ను అందుకుని నేటికీ తాను విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు అనడంలో ఎటువంటి సందేహం లేదు. డాక్టర్ బాలమణి విశిష్ట సేవలను గుర్తించిన తెలంగాణా హైయర్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ 2024 విద్యా సంవత్సరానికి ఉత్తమ ఫిజికల్ డైరెక్టర్ గా ఎంపికై రాష్ట్ర స్థాయి అవార్డును అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. రామ్మోహన్ రెడ్డి, అధ్యాపకులు డాక్టర్ బాలమణిని అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

## మహిళలను గౌరవించుకోవడం మనందరి బాధ్యత

**ఆడబిడ్డలకు శ్రీనివాస్ రెడ్డి బతుకమ్మ కానుక**

**మైలారం ఆడపచులకు చీరల పంపిణీ**

**పురిటిగడ్డ మైలారంకు నేనేప్పుడూ సేవకుడినే**

**ఎస్ఆర్ఆర్ అధినేత శ్రీనివాస్ రెడ్డి**

టైమ్స్ఆఫ్ వార్త-రాయపర్తి:



ఆడపడుచులకు ఇష్టమైన పండుగ బతుకమ్మ పండుగకు పెద్దన్నలా మారి ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మహిళలకు బతుకమ్మకానుకగా చీరలు పంపిణీ చేశారు. ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం రాయపర్తి మండలం మైలారంలో 700మంది మహిళలకు ఉచితంగా చీరలు అందించారు. ఈ సందర్భంగా పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..సృష్టికి మూలం అమ్మ ఆడబిడ్డలంతా సంతోషంగా జరుపుకునే పండగ బతుకమ్మ. ఇలాంటి పండగ సందర్భంగా చీరలు పంపిణీ చేసి ఆడబిడ్డల సంతోషంలో పాలుపంచుకోవడం పూర్వజన్మసుకృతంగా భావిస్తున్నానని ఆనందం వ్యక్తం చేశారు. మహిళలను గౌరవించుకోవడం మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఢిల్లీకి రాజైనా తల్లికి కొడుకే అన్నట్లుగా తాను ఎంత ఎదిగినా ఎన్ని పేరుప్రఖ్యాతులు సంపాదించినా నా పురిటిగడ్డ మైలారంకు ఎల్లప్పుడూ సేవకుడినేనని అన్నారు. ఈ కార్యక్రమంలో లేతాకుల మధుకర్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సంధి దేవేందర్ రెడ్డి, కోల సంపత్, సాయి కిరణ్, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు విద్యార్థుల సృజనాత్మకతను పెంపొందించాలి

**జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి సృజన్ తేజ**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే విద్యార్థుల యొక్క సృజనాత్మకతను పెంపొందింప చేసి, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తీర్చిదిద్దాలని జిల్లా అకాడమిక్ మానేటరింగ్ అధికారి సృజన్ తేజ అన్నారు. శుక్రవారం మండలంలోని గుబ్బెటి తండా, డిసి తండా, నీలగిరిస్వామి తండా పాఠశాలలను ఆయన మండల ఎడ్యుకేషన్ అధికారి మామునూరు శ్రీధర్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల యొక్క విద్య సామర్థ్యాలను ఆయన పరిశీలించారు. అనంతరం జిల్లా అకాడమిక్ అధికారి సృజన్ తేజ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థుల యొక్క సామర్థ్యాలను పెంపొందించే విధంగా రూపొందించిన ప్రభుత్వ ఆదేశాలను ఉపాధ్యాయులు పాటిస్తూ విద్య బోధన చేయాలన్నారు. ఎఫ్ఎల్ఎన్, బేస్ లైన్ టెస్ట్, సీసీఈ మార్కులను పరిశీలించారు. ఎఫ్ఎల్ఎన్ ద్వారా విద్యార్థులకు బోధించాలన్నారు. విద్యార్థుల యొక్క సామర్థ్యాన్ని రాబట్టే విధంగా ఉపాధ్యాయులు తరగతి గదిలో విద్యాబోధన చేయాలని సూచించారు. నాస్ మాక్ టెస్ట్ ఈనెల 30వ తేదీన 3,6 తరగతులకు నిర్వహించాలన్నారు. ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ప్రత్యేకంగా సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పి, విద్యార్డులు తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

TIMES OF VARTHA (28-09-2024)MADD_times of varha main (13-2).qxd 9/28/2024 6:07 AM Page 11



# కేడీలు ఎవరో..? అవకాశవాదులు ఎవరో..? ప్రజలకు తెలుసు

**ఎమ్మెల్యే నాగరాజుపై ఎమ్మార్పీఎస్ నాయకుల వ్యాఖ్యలు సరికాదు**

**ఎమ్మెల్యే వ్యాఖ్యలను వక్రీకరించి విమర్శలు చేయడం సిగ్గుచేటు**

**బీజేపీ చేతిలో కీలుబొమ్మగా మారిన ఎమ్మార్పీఎస్**

**ఎమ్మెల్యే నాగరాజుపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదు**

**వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మన్నె బాబురావు**



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కాదు. వర్ధన్నపేట ఎమ్మెల్యేను కేడీ నాగరాజు అంటూ ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని వరంగల్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ విభాగం అధ్యక్షులు నరుకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మన్నె బాబురావు అన్నారు. శుక్రవారం వర్ధన్నపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎస్సీ విభాగం నాయకుల అత్యవసర సమావేశంలో నరుకుడు వెంకటయ్య, మన్నె బాబురావులు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. కేడీలు ఎవరో..?, అవకాశవాదులు ఎవరో...? నియోజకవర్గ ప్రజలకు తెలుసని, మాల కుల ఉద్యోగస్తుల సమావేశంలో మాదిగలను కించపర్చేలా, ఏబీసీడీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాట్లాడారని, ఎమ్మెల్యే వ్యాఖ్యలను వక్రీకరించి, వెంటనే రాజీనామా చెయ్యాలనడం ఎమ్మార్పీఎస్ నాయకుల అవివేకానికి నిదర్శనమని దుయ్యబట్టారు. కమ్యూనిటీ పరంగా మాలల ఓట్లు పూర్తిగా వేశారని, మాదిగలు పూర్తిగా సహకరించారని చెప్పారే తప్ప మాదిగలు ఓట్లు వేయలేదని ఎమ్మెల్యే నాగరాజు ఎక్కడ అనలేదని అన్నారు. మాదిగల పక్షపాతి, ఎస్సీ వర్గీకరణకు కట్టుబడిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, బీజేపీ చేతిలో కీలుబొమ్మలుగా మారిన ఎమ్మార్పీఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై, ఎమ్మెల్యే నాగరాజుపై నిరాధార ఆరోపణలు చేసి, బీజేపీ నేతల వద్ద మెప్పు పొందే ప్రయత్నంలో భాగమని విమర్శించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు ఐత ప్రవీణ్ కుమార్, కౌన్సిలర్ తుమ్మల రవిందర్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరిపెల్లి బాబు, ఎస్సీ సెల్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, ఎస్సీ సెల్ నాయకులు దావ రవి, దండ్రే శ్రీనివాస్, బెజ్జం పాపారావు, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కొండేటి మధుకర్, ఎస్సీ సెల్ మండల అధికార ప్రతినిధి కందిక ఎల్లస్వామి, బందుగు చందర్, మహిళా నాయకురాలు ఒగ్గుల మాధవి, చీటూరి రాజు, గొర్రె రమేష్, ఎనమళ్ళ సాయిబాబు, బలిజ వెంకటయ్య, ఒగ్గుల కొమ్మాలు, ఒగ్గుల రఘు, తూల్ల రవి, లింగాల రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

# అనుమానపు భర్త-అర్ధరాత్రి భార్యపై కత్తితో దాడి

**అత్త,మామలపై కూడా దాడి చేసిన అల్లుడు**

**బాధితురాలికి ఆస్పత్రిలో చికిత్స, పరారీలో నిందితుడు**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:



అనుమానం పెనుభూతమైంది. కట్టుకున్న భార్యను మట్టుబెట్టాలని చూసింది. అదృష్టవశాత్తూ భార్య ప్రాణాపాయం నుంచి బయటపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట మున్సిపాలిటీ కేంద్రంలో గురువారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. బాధితురాలి తల్లి పోలీసులకు చేసిన ఫిర్యాదులోని వివరాల ప్రకారం.... వర్ధన్నపేటకు చెందిన బొజ్జ వీరలక్ష్మి-వీరాస్వామి దంపతుల మూడవ కూతురైన కవితను జనగాం జిల్లా చిలుపూర్ మండలం మల్కా పురం గ్రామానికి చెందిన చొప్పరి రవికి ఇచ్చి 30 ఏళ్ల క్రితం పెళ్లి చేశారు. చొప్పరి రవి-కవితలకు ఇద్దరు కొడుకులు. అందులో ఒకరు లండన్ లో, మరొకరు బెంగళూరుల్లో ఉద్యోగాలు చేసుకుంటున్నారు. ఐతే, రవికి కవితపై అనుమానం. గతంలో వ్యవసాయం చేసే రవి, ఇటీవలి కాలంలో వ్యసనాలకు బానిసై భార్యపై అనుమానం పెంచుకొని ఆమెను వేధించేవాడు. ఈ క్రమంలో 10 రోజుల క్రితం కవితను కొట్టడంతో ఆమె పుట్టింటికి వచ్చింది. రవి కూడా గురువారం(సెప్టెంబర్ 26) రాత్రి కవిత ఇంటికి వచ్చాడు. భార్యను మంచిగా చూసుకుంటానని, అనుమానాలతో వేధించబోనని భార్య, అత్త-మామలను నమ్మించాడు. గురువారం రాత్రి అందరూ తిని పడుకున్న తర్వాత అర్ధరాత్రి 12 గంటల ప్రాంతంలో తన వెంట తెచ్చుకున్న రాడ్డుతో కవిత తలపై గట్టిగా కొట్టి, కత్తితో ఆమె గొంతులో పొడిచాడు. అడ్డువచ్చిన అత్తమామలపై కత్తితో దాడి చేశాడు. వాళ్ల కేకలతో చుట్టుపక్కల వాళు రావడంతో అక్కడి నుంచి పారిపోయాడు. ఈ ఘటనలో కవితకు తీవ్ర గాయాలు కాగా, ఆమెను ఎంజీఎంకు తరలించి చికిత్స అందిస్తున్నారు. కవిత తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మ ఒక ప్రతీక అని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పోషయ్య అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రాజు, అధ్యాపకులు విష్ణు కుమార్, రజిత, మధుసూదన్రెడ్డి, రెడ్డప్ప, సంపత్ రెడ్డి, శ్రీనివాస్, స్నేహలత, మాధవి, సంధ్య, శ్వేత, సుధారాణి, జ్యోత్స, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ సమాజాన్ని కాంగ్రెస్ పార్టీకి దూరం చేసే ప్రయత్నం

**మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దెపాక రవీందర్**

టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:




మాల సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులంతా మాదిగ సమాజాన్ని కాంగ్రెస్ పార్టీకి దూరం చేసే ప్రయత్నంలో భాగంగానే ఎమ్మెలే నాగరాజు మాల ఉద్యోగుల సమ్మేళనంలో మాదిగలపై అనుచిత మాటాలు మాట్లాడాడని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు మిద్దపాక రవీందర్ అన్నారు. వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజల నుంచి వచ్చే వారి నెల జీతాన్ని మాల కులస్తుల కోర్టులో గెలవడం కోసం ఏర్పాటు చేసుకున్న లాయర్ ఖర్చులకు రూ.2.75 లక్షల రూపాయలు కేటాయిస్తున్నామని మాల ఉద్యోగస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడటం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణించారు. దేశ అత్యున్నత న్యాయస్థానం 7గురు సిట్టింగ్ జడ్జీలతో ప్రకటించిన ఎబిసిడి వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాటం చెయ్యడానికి 7గురు మాల ఎమ్మెల్యే లు ఏకం కావడం, మాదిగల ఓట్లు కాంగ్రెస్ పార్టీకి వెయ్యలేదనడం పట్ల రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మాదిగలను దూరం చేసే ప్లాన్ కాకపోతే మరెంటని..? ఆగ్రహం వ్యక్తం చేశారు. యావత్ మాదిగ సమాజాన్ని బ్రోకర్, బ్లాక్ మెలర్స్ అనడం కరెక్ట్ కాదని హెచ్చరించారు. స్వేరో పెట్టి గురుకులాల్లో ఉన్న పేద విద్యార్థులకు మంచి చదువు, భోజనం అందేలా చేస్తే మాల కులాన్ని అణచి వేశారని అనడం దేనికి నిదర్శనమన్నారు. వర్గీకరణపై అవగాహన లేకుండా మాట్లాడడమే కాకుండా వర్గీకరణ ఒక్క మాదిగలకు అన్నట్లు మాలలను మాదిగల మీదకు ఉసిగొల్పేడం సమంజసం కాదన్నారు. అన్నదమ్ముల్లా కలిసి ఉంటున్న మాల మాదిగలను రెచ్చగొట్టేలా మాట్లాడిన ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు మాదిగ సమాజానికి క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రాణవాయువును ఇచ్చే మొక్కలను పరిరక్షించాలి

టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:



ఐసిడిఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ సూపర్వైజర్ బత్తిని రమాదేవి అధ్యక్షతన గ్రేటర్ వరంగల్ 33 డివిజన్ ఎస్ఆర్ఆర్ తోట1 అంగన్వాడీ కేంద్రం నందు పోషణమాసం సెప్టెంబర్ 2024 సందర్భంగా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరూ కూడా మనకు ప్రాణ వాయువును అందించే చెట్లను, మొక్కలను, పండ్లు, కూరగాయలు, పూల మొక్కలను, ఔషధ మొక్కలను తప్పకుండా పెంచాలని తల్లులను కోరుతూ, వాటి యొక్క ప్రాధాన్యతను వివరించారు. యుక్తవయసు బాలికలు, పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సూపర్వైజర్ బత్తిని రమాదేవి తెలిపారు. ఈ కార్యక్రమానికి సఖి సెంటర్ నూర్జహాన్ కౌన్సిలర్ హాజరై మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, పిల్లలు తమ తల్లిదండ్రులను పోషించకపోయినా, అగౌరపరిచిన వెంటనే 181 నెంబర్ కు ఫోను చేసి, సమాచారం అందించాలని కోరారు. అనంతరం సఖి కేంద్రము నిర్వహించే కార్యక్రమాల గురించి వివరించారు. అనంతరం సూపర్వైజర్ పోషణ మాసం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు కమల, సుకన్య, జ్యోతి, ఆయాలు మాధవి, శారద, ఆశాలు, స్వప్న, కేసు వర్కర్, మహిళా సంఘాల నాయకులు, అంగన్వాడీ పర్యవేక్షణ కమిటీ సభ్యులు, తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అధికారిక నివాసమా..? కాంగ్రెస్ పార్టీ కార్యాలయమా..?

**బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి**



టైమ్స్ఆఫ్ వార్త-వర్ధన్నపేట:

వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు, పంచాయతీల కోసమేనా..? అని వర్ధన్నపేట బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు తూళ్ల కుమారస్వామి ప్రశ్నించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం అనధికార కార్యక్రమాలకు అడ్డాగా మారిన నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆయన వర్ధన్నపేటలో శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రజాధనంతో నిర్మించిన క్యాంపు కార్యాలయాన్ని ప్రజా అవసరాలకు మాత్రమే వినియోగించేలా అధికార యంత్రాంగం జాగ్రత్తలు తీసుకోవాలని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించి పార్టీ కార్యక్రమాలు చేపడితే చర్యలు తీసుకోవాలన్నారు. వర్ధన్నపేట ప్రజలకు క్యాంపు కార్యాలయంలో ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని బీరాలు పలికిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చుట్టపు చూపుగా కూడా వర్ధన్నపేట ప్రజలను పట్టించుకోవడం లేదని ఎద్దేవా చేశారు. ప్రజలకు అండగా ఉంటానన్న ఎమ్మెల్యే మాయమాటలకు మోసపోయి ప్రజలు నాగరాజును ఎమ్మెల్యేగా గెలిపిస్తే, పార్టీ సమావేశాల కోసం ఫంక్షన్లకు హాజరుకావడానికే ఎమ్మెల్యే అయినట్లుగా ఆయన తీరు అనిపిస్తోందని విమర్శించారు. ఇప్పటికైనా తన బాధ్యతపట్ల గుర్తెరిగి, ప్రజాసమస్యల పట్ల అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద దేవస్థానం మాజీ చైర్మన్ ఏరుకొండ వేణుగోపాల్, సీనియర్ నాయకులు పిట్టల రాజు, పొట్లపల్లి కృష్ణ, గోనె అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపాకలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



పుట్టపాక గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు గజం సత్యనారాయణ, జిల్లా పార్టీ కార్యదర్శి నోముల మాధవరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జల్లా మార్కండేయ, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేప ప్రవీణ్ రెడ్డి, గ్రామ శాఖ నాయకులు గజం సత్యనారాయణ, గంజి కృష్ణయ్య, గజం నరసింహ, కానుగుల యాదయ్య, గంజి వెంకటేశ,పిట్ట కృష్ణ, పెంబల్ల కృష్ణ, ఆందోజు సత్తయ్య చారి, దేప ప్రతాపరెడ్డి, దేప కృష్ణారెడ్డి, గజం మధుసూదనం డాక్టర్ గంజి వెంకటేశ్వర్లు పగిడిమర్రి భావనారుషి, అవ్వారి అనిల్, బాతరాజు లింగయ్య, పున్న చంద్రశేఖర్,రావిరాల శ్రీను, గంజి కోటేశ్వర్, రాయిరాల సత్యనారాయణ,కానుగుల వెంకటేష్, దోర్నాల నర్సింగ్, సూరపల్లి హరిబాబు, గూడ పవన్, గజం ప్రభు,జోకు స్వామి, బయ్య శేఖర్, పొట్టబత్తుల వెంకటేశ్వర్లు, డాక్టర్ సామల గణేష్, గజం భావనారుషి, చెరుపెల్లి భావన ఋషి, ఆందోజు కరుణాకర్, సుక్క కృష్ణ,కౌతారపు గోపి, మాచర్ల నాగరాజు, సామల సురేష్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళన ప్రతిష్టాత్మకం..

(మొదటి పేజీ తరువాయి)..

ప్రస్తుతం పాత అసెంబ్లీ భవనాన్ని పునరుద్ధరిస్తున్నామనీ, త్వరలోనే అందులో శాసన మండలి ఏర్పాటు చేస్తామన్నారు. ప్రస్తుతం శాసనమండలి ఉన్న జూబ్లీహాల్కు చారిత్రక ప్రాధాన్యత ఉన్నదనీ, ఆ భవనాన్ని ప్రత్యేక టెక్నాలజీతో నిర్మించారనీ, భవిష్యత్ తరాల కోసం దాన్ని పరిరక్షించాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. సీఐఐ జూబ్లీహాల్ను దత్తత తీసుకొని పరిరక్షించాలని కోరారు. ఉస్మానియా ఆస్పత్రి భవనాన్నీ పరిరక్షిస్తామని, ఆ ఆస్పత్రిని గోషామహల్ స్టేడియానికి తరలిస్తున్నామని చెప్పారు. హైకోర్టు భవనాన్ని కూడా పరిరక్షించుకోవాల్సి ఉందనీ, రాజేంద్రనగర్లో హైకోర్టు నూతన భవనం నిర్మాణం కోసం వంద ఎకరాల స్థలాన్ని కేటాయించామని తెలిపారు. హైదరాబాద్ సిటీ కాలేజ్ భవనంతో పాటు పురానాపూల్ బ్రిడ్జి వంటి చారిత్రక కట్టడాలను పరిరక్షించుకోవాలనీ, ఇప్పటికే చార్మినార్ పరిరక్షణ ప్రాజెక్ట్ కొనసాగుతున్నదని వివరించారు. తెలంగాణ దర్శిని.. : ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు రాష్ట్రంలోని పర్యాటక, చారిత్రక ప్రాంతాలను ఉచితంగా సందర్శించే అవకాశం కల్పిస్తూ తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని తీసుకువచ్చామని సీఎం తెలిపారు. దీనికి సంబంధించిన జీవోను ఇప్పటికే జారీ చేశామన్నారు. విద్యార్థులకు చారిత్రక, పర్యాటక ప్రాంతాల గురించి అవగాహన కల్పించాలనీ, దాన్ని ప్రభుత్వం బాధ్యతగా స్వీకరిస్తుందని చెప్పారు. మెట్ల బావులు దత్తత : నగరంలోని పురాతన మెట్లబావులను పునరుద్ధరించి, పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దేందుకు పలువురు పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డికి వారు ఒప్పంద పత్రాలను అందజేశారు. ఉస్మానియా యూనివర్సిటీలోని మహాలఖా మెట్ల బావి పునరుద్ధరణ కోసం ఇన్ఫోసిస్ సంస్థ ఒప్పందం చేసుకుంది. సాయి లైఫ్ సంస్థ మంచిరేవుల మెట్లబావిని, భారత్ బయోటెక్ సంస్థ సాలార్ జంగ్, అమ్మపల్లి మెట్లబావుల పునరుద్ధరణకోసం దత్తత తీసుకున్నాయి. అడిక్మెట్ మెట్లబావిని దొడ్ల డైరీ ఫామ్, ఫలక్నుమా మెట్లబావిని టీజీఎస్ఆర్టీసీ, రెసిడెన్సీ మెట్లబావిని కోఠి ఉమెన్స్ కాలేజీ పునరుద్ధరించేందుకు అంగీకారం తెలిపాయి. ఈ మేరకు ముఖ్యమంత్రికి ఒప్పంద పత్రాలు అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి వాణీప్రసాద్, సీఐఐ తెలంగాణ చైర్మెన్ సాయిప్రసాద్, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్రెడ్డి, ఓఎస్డీ వేముల శ్రీనివాసులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066